డిసెంబర్ - 2018

# పరిశుద్ధత

ఆధ్యాత్మిక మాస పత్రిక

ప్రధాన సంపాదకులు :

**రెవ.డా॥ కె. జోసఫ్**

సర్క్యులేషన్ :

**సామ్రాట్ కొడవటికంటి**

చందా వివరాలు :

సంవత్సర చందా రూ. 200/-

పోషక చందా రూ. 1500/-

జీవితచందా రూ. 5000/-

చిరునామా :

ఎడిటర్, పరిశుద్ధత

పోస్ట్‌బాక్స్ నెం. 28, క్లోపేట, 6వలైను

ఒంగోలు-523001, ప్రకాశంజిల్లా

ఫోన్: 08592-231281

సెల్ : 9704255416

బ్యాంక్ అకౌంట్ వివరాలు :

A/c Name: **K. Joseph**

A/c No.: **10957380353**

Bank: SBI Main Branch, Ongole

IFSC Code : SBIN0000890

## విషయసూచిక

| | | |
|---|---|---|
| సంపాదకీయం | ఎడిటర్ | 02 |
| తిమోతి | కొడవటికంటి | 03 |
| శాశ్వత రక్షణ | ఐ.ఇ.ఆర్.యఫ్. డెస్క్ | 06 |
| క్రిస్మస్-యేసు ఎక్కడ | ఐ.ఇ.ఆర్.యఫ్. డెస్క్ | 08 |
| యేసు తల్లి మరియ | శ్రీమతి రేచల్ జోసఫ్ | 09 |
| మదర్‌తెరీసా | బ్రదర్ కె. సామ్రాట్ | 10 |
| పాపుల రక్షకుడేసు | రెవ. కె. జోసఫ్ | 12 |
| రక్షకుని బయలు పరచిన... | శ్రీమతి మాధురిమరియన్ | 16 |
| రక్షకుడు | శ్రీమతి కమలాసామ్రాట్ | 17 |
| క్రిస్మస్-వాస్తవగాథ | మామయ్య కథలు రెవ.డా॥కె.జోసఫ్‌గారు | 18 |
| పరలోకం నుండి... | ఐ.ఇ.ఆర్.యఫ్. డెస్క్ | 20 |
| అక్షరయజ్ఞం - బైబిల్ క్విజ్ | శ్రీమతి కె.ప్రసన్న పరాక్రమ్‌గారు | 24 |

INDIA EVANGELISTIC & RELIEF FELLOWSHIP

EVANGELISM
- Church Planting
- Evangelistic Crusades
- Pastor's Seminars
- Youth Ministry
- T.V.Ministry
- Magazine Ministry
- Audio Ministry
- Jail & Prison Ministry
- IERF International Ministry
- Hanna Women Ministries

RELIEF
- Orphanage
- Child Development Centers
- Education (U.C.L.I. Schools)
- Widows & Lepers Care
- Medical Assistance
- Help in Natural Calamity
- Flood Relief
- Mobile Medical Ministry
- Children Care Ministry

# సంపాదకీయం.....



ప్రియ పరిశుద్ధత పాఠకులకు క్రిస్మస్ శుభాకాంక్షలు,

'పరిశుద్ధత' మాస పత్రికను ఆదరిస్తున్నందుకు మీకు మా కృతజ్ఞతలు తెలియజేస్తున్నాము. దేవుని కృపలో మరొక క్రిస్మస్ వరకు దేవుడు మనలను కాపాడి మరో నూతన సంవత్సరాన్ని కూడా చూడ్డానికి కృప అను గ్రహించాడు. మీరు, మీ పిల్లలు అంతా సంతోషంగా ఉన్నారని, ఉంటారని విశ్వసిస్తున్నాను. మాపై చూపుతున్న ఆద రాభిమానాలకు మేము ఎంతో సంతోషిస్తున్నాము. మీరు వ్రాసే ఉత్తరాలు, చేసే ఫోన్‌కాల్స్ మాకెంతో ప్రోత్సాహానిస్తున్నాయి.

క్రిస్మస్ సర్వమానవాళికి పండుగ దినము. కులాలకు, మతాలకు అతీతమైనది. ఎందుకంటే ఆయన జన్మించిన సమయములో దేవదూతలు "సర్వోన్నతమైన స్థలములలో దేవునికి మహిమయు, ఆయనకిష్టులైన మనుష్యులకు భూమి మీద సమాధానము కలుగును గాక" అని దేవదూతలు స్తుతించారు. గొర్రెల కాపరులు దేవదూత ద్వారా "ప్రజలందరికీ కలుగబోవు మహా సంతోషకరమైన సువర్తమానము నేను మీకు తెలియజేయుచున్నాను. దానికిదే మీకానవాలు. ఒక శిశువు పొత్తిగుడ్డలతో పరుండియుండుట మీరు చూచెదరు" అని కబురందుకొని వెళ్ళి ఆ శిశువును దర్శించారు. తాము కూడా దేవునికి స్తోత్రము చేయుచూ వెళ్ళిపోయారు. ఎప్పటినుండో నిరీక్షిస్తూ, ఎక్కడో దూరాన్నుండి బయలుదేరి ఒంటెల మీద బంగారు, సాంబ్రాణి, బోళము వంటి విలువైన వస్తువులతో బయలుదేరి నక్షత్రము దారిచూపగా బాలుడైన యేసుక్రీస్తును కనుగొని ఆయనను పూజించారు తూర్పు దేశపు జ్ఞానులు. అందుకే ఇది సర్వమానవాళి పండుగ. మీరు మీ ఇరుగు పొరుగు వారితో, క్రైస్తవేతరులతో కలసి ఈ సంతోషాన్ని పంచుకోవలసినదిగా కోరుతున్నాను.

దయచేసి చందా కట్టని వాళ్ళు, మీ సంవత్సర చందా కట్టి పత్రిక అభివృద్ధికి తోడ్పడవలసినదిగా కోరుచున్నాను. మీరు నెట్ బ్యాంకింగ్ ద్వారా ఆన్‌లైన్‌లో మనీ ట్రాన్స్‌ఫర్ చేయదలచి నట్లయితే మా అకౌంట్ నంబర్‌కి ట్రాన్స్‌ఫర్ చెయ్యండి. K. Joseph, A/c No. 10957380353, SBI Main Branch, Ongole, IFSC Code SBIN0000890. మీరు ఆన్‌లైన్‌లో మనీ ట్రాన్స్‌ఫర్ చేసినట్లయితే దయచేసి మాకు 9440217726 నంబర్‌కి ఫోన్ చేసి చెప్పండి లేదా మీ పేరు, పత్రిక అడ్రస్ లేబుల్ మీద మీ సీరియల్ నంబర్, ట్రాన్స్‌ఫర్ చేసిన మొత్తం SMS చెయ్యండి. దేవుడు మిమ్మును సదాకాలము దీవించును గాక! ఆమెన్!

–ఎడిటర్

## క్రిస్మస్ మరియు నూతన సంవత్సర శుభాకాంక్షలు

| సీరియల్ నంబరు | |
|---|---|

సీరియల్

# తిమోతి

11

**(అపొస్తలుడు మూడవభాగం)**

**– కొడవటికంటి**

సేవ ప్రారంభించిన తరువాత ఒంటరిగా జీవితం గడపటం ఇదే మొదటిసారి. అందునా ఏథెన్సులో ఏ సమాజ మందిరాన్ని చూడలేదు. గడచిన నెలంతా భోజనం విశ్రాంతిశాలలోనే, డబ్బు చెల్లించి గడిపి నందువల్ల ఆరోగ్యం అంత బాగుండటం లేదు. సీల, తిమోతి అనుకున్న సమయం కంటే ఎక్కువకాలం గడచినా తిరిగి రాలేదు. ఎన్ని కష్టాలైనా తోడు ఉంటే పంచుకోవచ్చు. కాని ఎవరి కోసమైనా ఎదురు చూడటం చాలా కష్టం. తన మనస్సు పరిపరి విధాలుగా పరితపించటం మొదలైంది. కొరింథు పట్టణం ఇంకా మైలుదూరం ఉండగానే దాని యొక్క గొప్పతనం కనిపిస్తుంది. తన చిన్నతనంలో తార్సులోనైనా యెరూషలేములోనైనా ఎవరైనా అవినీతిగా ప్రవర్తిస్తే వారిని కొరింథీయునిలా ప్రవర్తిస్తున్నాడే అనేవాళ్ళు. కొరింథీయులకు ధనసంపాదన, ఖర్చు చేయటం చాలా తేలిక. సాంఘిక విలువలు పూర్తిగా మరచిపోయారు. ఫిలప్పీలోని బెత్తం దెబ్బలతో తన వీపు, ఏథెన్సులో హేళన చేయటం, నలభైయారు మైళ్ళు సుదీర్ఘ ప్రయాణం తన జీవితంలో నెమ్మది లేకుండా చేసినవి. ఎక్కువ ఎండగా ఉండటం వలన కళ్ళు ఎర్రబడి ఉబ్బినట్లుగా ఉన్నాయి. ఈ భారం కొంచెం ఎక్కువై మూడు నాలుగు రోజులు చాలా బాధించి కాని విడువదు. ఎక్కడైనా సత్రం చూసి విశ్రాంతి తీసుకోవాలనుకున్నాడు. సమాజ మందిరం ఎక్కడుందో? పత్మాసు పర్వతం తలమీద మంచు టోపి పెట్టుకున్నట్లు కనిపిస్తుంది. పట్టణంలో ప్రవేశించగానే రహదారిలో ఉన్న ఒక సత్రంలో ప్రవేశించి తన సామాను విప్పదీసి అందులో నుండి మాత్రలు తీసుకొని మింగి పడుకున్నాడు.

తెల్లవారి నిద్రలేచేటప్పటికి కంటి బాధ తగ్గింది. కళ్ళు ఎర్రగా లేవు. రాత్రి భోజనం లేకపోయినా అలసట తగ్గింది. సమాజ మందిరం కుమ్మరివారి వీధి మొదట్లోనే ఉందని తెలుసుకొని బయలుదేరాడు. పురాతన పట్టణమైన ఏథెన్సుకు కొరింథుకు అసలు పోలికేలేదు. అంతా వ్యాపారమయం. రోమనులు, గ్రీకులు, సిరియనులు, ఐగుప్తీయులు అందరూ ధనసముపార్జన మీదనే ఆతృత కలిగియున్నారు. ఇప్పటికి నూట నలభైయారు సంవత్సరాల క్రితం వచ్చిన భూకంపం వలన దగ్గర్లోని సెలో ద్వీపానికి తరలి వెళ్ళిన పౌరులందరు తిరిగి కొరింథునకు వచ్చి వ్యాపారం మొదలుపెట్టారు. ఈ పట్టణానికి తూర్పున ఉన్న ఓడరేవులో ఐగుప్తీయులు, ఫినికే, ఆసియా మైనరుకు సంబంధించిన వర్తకపు ఓడలు నిలుపబడుతుంటాయి. పడమర వైపున ఉన్న రేవులో ఇటలీ, స్పెయిన్ దేశపు వ్యాపారపు ఓడలు నిలువబడి ఉన్నందున ఈ రెండు ఓడరేవులలో నుండి సామాను రవాణా అంతా నేల మార్గమున మార్పిడులు చేయటం వలన విదేశీయులతో ఎప్పుడూ కిక్కిరిసి ఉంటుంది. విదేశీ వర్తకుల యొక్క అవసరాలు తీర్చగలిగిన పూజారినులు అఫ్రొదిత దేవత యొక్క దేవాలయంలో నివసిస్తున్నారు. ఈ దేవాలయం ఎత్తైన చోట చాలా పొడవుగా కట్టబడి ఉంది. పట్టణమంతా ఎత్తైన భవనాలు చక్కని విలాసమందిరాలు, ఉద్యానవనాలు ఉన్నాయి. రహదారు లన్నీ పాలరాతితో వేయబడినవి. తూర్పు పడమరలలో ఉన్న ఓడరేవుల సరుకు మార్పిడికై కదిలే బండ్ల చక్రాల బాట చక్కగా కనబడుతుంది.

సమాజ మందిరానికి ఆనుకొని ఉన్న సొస్తెనేసు ఇంటికి వెళ్ళినప్పుడు ఆయన చాలా ఆదరణగా మాట్లాడి ఆ రోజు ఆతిథ్యమిచ్చాడు. ఆ రాత్రి భోజన సమయంలో సొస్తెనేసు పౌలుతో "రోమా నుండి బహిష్కరింపబడిన

యూదుల్లో అకుల అతని భార్య ప్రిస్కిల్ల అను వారు కొరింథులో నివసిస్తున్నారు. వారు డేరాలు కుట్టేవారు" అని చెప్పాడు. రోమా నుండి వచ్చిన వారు అనగానే పౌలులో ఎక్కడలేని ఉత్సాహం కనిపించింది. "వారి నివాసమెక్కడ?" అని అడిగాడు పౌలు. "నాకు కూడ సరిగా తెలియదు. సబ్బాతు దినాన ఆరాధనకు ఇక్కడకు వస్తారు. బహుశా పెద్ద సంతవీధిలో వ్యాపార కూడలిలో ఉండవచ్చు" అని చెప్పాడు. ఉదయాన్నే లేచి ప్రధాన వ్యాపార కూడలిలో వారిని కలుసుకున్నాడు. ఇద్దరూ నలభై సంవత్సరాలలోపువారే. వారికి ప్రభువు ఇంకా పిల్లలను ఇవ్వలేదు. పౌలు తార్సు వాడని తెలిసినప్పుడు వారు చాలా సంతోషించారు. ఎందుకంటే అకుల పొంతు ప్రాంతపువాడు. నల్ల సముద్రమునకు తార్సునకు మధ్య నున్న పరగణా. ప్రిస్కిల్ల మాత్రం రోమీయురాలైనా, యూదురాలే. వారు ప్రభువును గురించి పూర్తిగా తెలుసు కొనక పోయినప్పటికీ రోమాలోనున్న క్రైస్తవ విశ్వాసులతో చాలా పరిచయం, సహవాసం కలిగియున్నారు. పౌలును తమ యొద్దనే బస చేయవలెనని మరీ మరీ బ్రతిమి లాడారు. పౌలు మరలా సొస్తేనేసు వద్దకు వెళ్ళి సీల, తిమోతి త్వరలో మాసిదోనియా నుండి వచ్చి తనను గురించి వాకబు చేస్తారని వారిని తన యొద్దకు పంపించ మని చెప్పాడు. కొరింథు ఒక క్రొత్త ప్రపంచంలా తోచింది పౌలుకు. ఆ సాయంకాలం అందించాల్సిన డేరా ఒకటి తయారు చేయటంలో తలమునకలై ఉన్నారు అకుల ప్రిస్కిల్ల. పౌలు ప్రిస్కిల్లను ఇంటి పని చూసుకోమని చెప్పి తాను ఆమె స్థానంలో పనిచేయటం ప్రారంభించాడు. పౌలు చేతిలోని సూది డేరా గుడ్డపై నడుస్తున్న తీరు చూసి అకుల ముచ్చటపడి "తార్సులో మీకు డేరాలు తయారు చేసే పెద్ద కర్మాగారం ఉందని విన్నాను. మీకు ఇంత నేర్పు ఎలా వచ్చింది?" అడిగాడు అకుల.

"ప్రతి యూదుడు ఒక చేతి వృత్తి నేర్చుకొని వుండాలి కదా?" అని చెప్పాడు పౌలు.

"నిజమే, ఆ నియమం బీదలు, మధ్య తరగతి వాళ్లు పాటిస్తారు కాని మీలాంటి ధనికులు పాటించరు కదా!" అన్నాడు అకుల. "ధనముతో కాదు గాని అన్ని విషయా ల్లో పూర్తిగా పరిసయ్యునిగా తర్ఫీదు పొందాను" అన్నాడు పౌలు. ఆ సాయంకాలం పట్టణం చూడటానికి పౌలును తీసుకొని బయలుదేరాడు అకుల. పడమర దిక్కుగా వెడల్పయిన బాట మధ్య వెళ్తే విశాలమైన మైదానం కనిపించిది.

"అదేమిటి?" అడిగాడు పౌలు.

"ప్రతి ఐదు సంవత్సరాలకు ఒకసారి ఇక్కడ అంతర్జాతీయ క్రీడలు జరుగుతాయి. ప్రపంచంలోని దాదాపు అన్ని దేశాల క్రీడాకారులు పాల్గొంటారు" అని చెప్పాడు అకుల. అక్కడ నుండి అరమైలు నడచిన తరువాత ఒక కొండ మీద కట్టబడిన గొప్ప కట్టడము చూపిస్తూ "అది అపొల్లో దేవునిది. తర్వాత ఎప్పుడైనా ఒకసారి వద్దాం, ఇప్పుడు బాగా ప్రొద్దుపోయింది" అని వెనుదిరిగారు. ఆ రాత్రి భోజనం చేస్తున్నప్పుడు పౌలు ఎంతో గంభీరంగా కనిపించాడు. "ఏమిటి అదోలా ఉన్నారు" అని అడిగాడు అకుల. "ఈ విధంగా ఇంట్లో భోజనం చేసి చాలా రోజులైంది. భోజనం చాలా రుచిగా ఉంది. రెండవది ఒక కుటుంబంతో కలిసి కూర్చోవటం అనేది సంతోషించాల్సిన విషయం. అయితే సీల, తిమోతి ఇంకా ఎందుకు రాలేదని దిగులుగా ఉంది. వారికేమైనా సంభవించిందేమోనని విచారంగా ఉంది. నేను కొన్ని వారాలు మాత్రమే ఇక్కడ ఉండాలనుకున్నాను" అన్నాడు పౌలు. "ఎందుకంత తొందర" అన్నాడు అకుల. "మాసిదొనియలో సేవ, థెస్సలొనీక, బెరయలలో కూడ అర్థాంతరంగా వదలి వచ్చాను అందువల్ల. అయినా ప్రభువు చిత్తము ఎలాగుందో" అన్నాడు పౌలు. తర్వాత ప్రతిరోజు ఉదయాన్నే డేరాలు కుట్టేపని ప్రారంభించే వాళ్ళు. ప్రస్కిల్ల అకుల కొరకు అకుల ప్రిస్కిల్ల కొరకు పుట్టారా అనిపించేది. ఒకరి మనసులోని ఆలోచనలు

వేరొకరి  మనసులోకి ఎలా ప్రవేశిస్తాయో పౌలుకు అర్థం కాలేదు. వారు ఒకరితో ఒకరు మాట్లాడకపోయినా ఒకరి పనులు ఒకరు చెప్పినట్లుగానే చేస్తారు. నిజంగా దేవుని సహాయం లేకపోతే ఈ విధమైన దంపతులు ఎక్కడా ఉండరేమో అనిపించింది. ఉదయాన్నే ప్రార్ధన చేసుకున్న తర్వాత పనిలో ప్రవేశించటం క్రొత్త విషయం. పని చేస్తున్నంతసేపు పౌలు మాట్లాడుతూనే ఉన్నాడు. ప్రిస్కిల్ల ఇంటిపని చేస్తూనే పౌలు నోటినుండి వచ్చే మాటలన్నీ వింటుండేది. ఆరు నెలలు సమాజ మందిరంలో నేర్చుకో గలిగిన దైవ వాక్యాన్ని ఇరవైరోజుల్లో పౌలు ద్వారా విన్నారు. వారు వినేకొద్ది యేసును గురించిన ఆశ ఎక్కువౌతుంది. తమ కొరకు ప్రభువు పౌలుని కొరింథుకు పంపించి యున్నాడని వారు తలంచి ప్రభువును స్తుతిం చారు. తన కొరకు ప్రభువు అకుల ప్రిస్కిల్లను  రోమా నుండి  కొరింథుకు పంపించాడని పౌలు దేవుని స్తుతించే వాడు. కుటుంబ జీవితానికి చాలాకాలం క్రితం దూరమైన పౌలు నేడు తన సొంత యింట్లో ఉన్నాననే భావన అతనికి ఎంతో మనోఃనిశ్చయతను, తృప్తిని కలిగించింది. సీల, తిమోతి ఇంకా రాలేదనే విచార హృదయంలో ఉన్న తనకు ఈ దంపతుల సహవాసం కొంత ఊరట కలిగిం చింది. తనకు ప్రార్ధనా సహవాసం దొరికింది. ఈ మధ్య వారంరోజులు విపరీతమైన కళ్ళ బాధ కలిగినప్పుడు వారు పౌలును పసిపిల్లవానిని చూచినట్లుగా పరిచర్య చేశారు. పౌలు వారి ఇంట్లో చేరిన నాటనుండి పని చాలా తొంద రగా ముగుస్తుంది. డబ్బు కూడా చేతినిండా ఉంటుంది. సంపాదనలో కొంత పౌలుకి ఇవ్వబోతే పౌలు తీసుకో లేదు. అందువల్ల కొరింథులో ఉన్న క్రొత్త సంఘాలకు కావలసిన అవసరతలు, అతిధులను ఆదరించటం అంతా అకుల ప్రిస్కిల్ల ద్వారానే జరిగేది. కొరింథు సంఘమంటే అకుల, ప్రిస్కిల్ల-అకుల ప్రిస్కిల్ల అంటే కొరింథు సంఘం అన్న భావన ఏర్పడింది. ఎలాగైతేనేమి సీల, తిమోతి వచ్చారు. చనిపోయిన వాడు తిరిగి లేచినట్లుగా పౌలు చాలా సంతోషించాడు. పౌలు మొదట థెస్సలొనీకలోని యాసోను ఇంటివారి గురించి అడిగాడు. థెస్సలొనీకలోని సంఘము యొక్క అభివృద్ధి బహుగా ఉన్నదని వారు ఏ మాత్రం లోకము వైపు చూడటం లేదని మాసిదోనియలోను, అకయలోను ఉన్న సంఘపు వారికి ఆదర్శంగా ఉన్నారని చెప్పారు. ఆ మరునాడు తిమోతిని గదిలోనికి పిలిచి థెస్సలొనీకకు ఉత్తరం పౌలు చెబుతుంతే తిమోతి వ్రాయటం ప్రారం భించాడు. ఉత్తరం పూర్తయిన తర్వాత పౌలు తన చేతి లోనికి తీసికొని తన పేరును పెద్ద అక్షరాలతో సంతకం చేశాడు. ఒక వారం రోజుల తర్వాత తిమోతిని థెస్సలొనీ కకు పత్రికనిచ్చి సాగనంపాడు.

తర్వాత ప్రతి సాయంకాలం సీలని తీసుకొని దగ్గరలోనున్న పల్లెలలో వాక్యం చెప్పటం, ప్రతి సబ్బాతు దినాన సమాజ మందిరంలో బోధించటం, పగలెల్ల డేరా లు కుట్టటం వారి దినచర్య అయింది. ఆహారం, వసతి బాగున్నప్పటికీ అవిశ్రాంతంగా పనిచేయటం వలన చాలా బలహీనమైనాడు. కొరింథుకు వచ్చి మూడు నెలలైంది. పట్టణమంతా బాగా పరిచయమయ్యింది.  సీల కొంచెం అస్వస్థతగా కనిపించాడు. థెస్సలొనీకలో ఉన్నప్పుడు కొం త బలహీనపడ్డా తర్వాత బలపరచబడ్డాడు. కానీ ఒక వారం రోజులు పూర్తిగా మంచంలో ఉండి మరలా కోలుకున్నాడు. **(సశేషం)**

**మీరు బ్యాంక్ అకౌంట్ ద్వారా చందా పంపవలసిన బ్యాంక్ అకౌంట్ వివరాలు**

| | |
|---|---|
| **Name** | **: K. Joseph** |
| **A/c Number** | **: 10957380353** |
| **Bank** | **: State Bank of India Main Branch, Ongole** |
| **IFSC Code** | **: SBIN0000890** |

మీ చందాను నెట్‌బ్యాంకింగ్ ద్వారానే పంపాలి. చందా పంపిన తర్వాత 9440217726 కి ఫోన్ చేసి చెప్పాలి లేదా మీరు కట్టిన మొత్తము, ట్రాన్‌సాక్షన్ నంబరు మెసేజ్ చెయ్యాలి.



# శాశ్వత రక్షణ

రెవ.డా॥ కె.జోసఫ్

నిజముగా రక్షింపబడిన అనగా తిరిగి జన్మించిన వ్యక్తి తప్పిపోగలడు (రక్షణను పోగొట్టుకొనగలడు) అని నీవన్నచో దేవుని బీజము అనగా దేవుని జీవము నశించిపోవునది అని చెప్పుచున్నావన్న మాట. ఇది ఎంత అవివేకము? మానవ కుటుంబంలో పుట్టిన శిశువు తండ్రిని గుర్తించి అబ్బా, నాయన అని పిలుస్తాడు. దేవుని మూలముగా పుట్టిన కుమారునిగా నీకు తండ్రి ఎవరు? నీ ఆత్మయందు కుమారత్వపు ఆత్మ పొంది దేవుని అబ్బా, తండ్రి అని పిలుచుచున్నావు (రోమా 8:14,15). అవును నీలో వుంటున్న క్రీస్తు సైతం తండ్రీ అని మొరపెట్టుచున్నాడు. మనలో నివశించు దేవుని ఆత్మ మనము దేవుని పిల్లలమని మన ఆత్మతో కూడా సాక్ష్య మిచ్చుచున్నాడు (రోమా 8:16). ఈ రక్షణ పూర్తిగా ఉచితము.

మీరు విశ్వాసము ద్వారా కృపచేతనే రక్షింపబడి యున్నారు. ఇది మీ వలన కలిగినది కాదు దేవుని వలననే. ఇది క్రియల వలన కలిగినది కాదు. కనుక ఎవడును అతిశయపడ వీలులేదు అని పౌలు భక్తుడు ఎఫెసీ. 2:8-10లో చెప్పుచున్నాడు. దీనిని మనము ఎన్నోసార్లు చదువుకున్నాం. 8వ వచనంలో 'రక్షింపబడియున్నారు' అనే వాక్యము గ్రీకుభాషలో ప్రారంభ దశలోని మన రక్షణకు శాశ్వత కాలము కొనసాగే ప్రభావం వుంటుందని చెప్పుచున్నది. మన పతనావస్తకు దాని క్రియలకు, తిరిగి జన్మించబడి నూతన సృష్టిగా చేయబడిన నూతనజన్మకు ఏ విధమైన సంబంధం లేదు. క్రీస్తు మాత్రమే మన రక్షణకు కారకుడై యున్నాడు. ప్రపంచంలో ఏ వ్యక్తి కూడా క్రియల వలన రక్షణను సంపాదించుకొనలేదు (రోమా 4:4,5). క్రియల మూలమున రక్షణ సంపాదించుకొనగలిగితే కృప వలన ప్రయోజనం ఏమి ఉన్నది? (రోమా 11:16).మనము దేవునిచే స్వయంగా చేయబడినవారము. ఈ దేవుని కార్యము మనలను క్రీస్తుయేసునందు సృష్టించుట వలన జరిగినది (ఎఫెసీ. 2:10). మనము నూతన సృష్టియై వున్నాము. మరొకమారు తెలుసుకొనండి ఇది దేవుడు చేసిన కార్యము. మన కన్నులకు ఆశ్చర్యమే! ఆశ్చర్యకరమైన ప్రేమ. ఈ ఆశ్చర్యకరమైన ప్రేమ అంటే అర్థం? ఈ రకమైన ప్రేమ మనకు అర్థంకాదన్నమాట. మనం ఎంతసేపటికి పాపము చేసినవాడు కఠినముగా శిక్షించబడాలి అనే కఠినమైన, క్రూరమైన స్వభావం గలవారము. దేవుడు పాపులకు, తనను నమ్ముట ద్వారా ఉచితంగా ఇచ్చిన నిత్యజీవమును మన క్రూరమైన స్వభావంవల్ల అర్థం చేసుకోలేక పాపులందరు నిత్యజీవమును పొందకూడదు అని వాదిస్తుంటాము. ఆ విధంగా పాపులందరు నిత్యజీవమును పోగొట్టుకుంటే అందులో మనం కూడా ఉన్నామన్న సంగతి మర్చిపోతాము. ఎంత పాపినైనా రక్షించడమే దేవుని ప్రేమ. అదే ఆశ్చర్యకరమైన ప్రేమ. తప్పులనుబట్టి శిక్షిస్తాడేగాని రక్షణను (నిత్యజీవమును) దూరం చేయడు (కీర్తన 89:30). ఇంత కష్టపడి సంపాదించుకున్న ఆత్మలను సైతానుడు దొంగిలించి తీసుకుని వెళ్తుంటే చూస్తూ ఊరుకునేటంతటి రోషములేని, చేతకానివాడు కాదు మన దేవుడు. మనము నూతనముగా సృష్టించబడిన తరువాత చేసే క్రియలు నిత్యజీవమును సంపాదించుకొనుటకు కాదు. ఎప్పుడైతే మనము క్రీస్తు యేసును రక్షకునిగా అంగీకరించి దేవుని అపారమైన ప్రేమలో, ఉచిత కృపలో (క్రియలను బట్టికాక) విశ్వాసమునుబట్టి రక్షణ పొంది వున్నామో మనము నిత్యజీవములో ప్రవేశించి వున్నామన్న మాట. నిత్యజీవము అనునది ఎల్లప్పుడు వుండునది అని అర్థము. పాపము చేస్తే పోయేది మరల పుణ్యము చేస్తే వచ్చేది కాదు! ఎందుకంటే అది క్రియల వలన కలిగినది కాదు! కనుక మనము రక్షించబడినాము అంటే నిత్యజీవములో ప్రవేశించామన్న

మాట. నిత్యజీవము పొందిన తరువాత మనము చేసే క్రియలు నూతన సృష్టి సంబంధంగా చేసే క్రియలై వున్నాయి. ఉదాహరణకు మనిషిగా పుట్టిన తరువాత మనిషి మనిషిలాగే జీవిస్తూ వుంటాడు. కాని కొందరు అప్పుడప్పుడు కోతిలాగా, కుక్కలాగా మిమిక్రి చేస్తూ వుంటారు. అంతమాత్రం చేత వారు కోతిలాగా కుక్కలాగా అయిపోరు. అలాగే నూతన సృష్టిగా చేయబడిన మనము అప్పుడప్పుడు నూతన సృష్టిలోనే కొనసాగుతూ వుంటాము. కాని పనులు చేసినవారు దానికి తగిన ఫలము పొందుతారు కాని మరణములో నుంచి జీవములోనికి దాటిన మనము మరల మరణములోనికిరాము. రక్షింపబడిన తరువాత, చేయుటకు దేవుడు మన కొరకు సిద్ధపరచిన క్రియలు కొన్ని ఉన్నాయి (ఎఫెసి. 2:10). కనుక క్రియలకు నిత్యజీవము సంపాదించుటకు ఎంతమాత్రము సంబంధం లేదు. క్రీస్తుయేసు సిలువ, మరణ, పునరుత్థాన ఆరోహణముల వలననే తప్ప రక్షణ పొందుటకు వేరే ఏ మార్గమును లేదు. అది దేవుని కృపలో ఉచితమే. విశ్వాసము ద్వారా క్రీస్తు యొక్క నీతి మనకు జమ చేయబడుతుంది. మన నీతి క్రియలన్నీ మురికి పేలికలు (యెషయా 64:6). కనుక ఈ మురికి మన రక్షణకు పనికిరాదు. క్రీస్తు యొక్క నీతియే దానముగా మనకు ఇవ్వబడినది. ఆయన నీతి వలననే మనము నీతిమంతులుగా తీర్చబడ్డాము. నీతిగల న్యాయాధిపతియగు దేవుడు దీనిని అంగీకరించాడు. మరొక రీతిగా దీనిని ఉదహరిస్తే నీవు ఎన్నటికీ తీర్చలేని ఋణమును వేరెవరో నీ తరుపున చెల్లించి నిన్ను ఋణ విముక్తుని గావించుట లాంటిది. ఇంకా దీనిని గురించి విశదముగా వివరించుటకు స్థలము చాలదు. ఈ క్రింద ఇయ్యబడిన వాక్యభాగములు చదువుకొనుట మీకు ప్రయోజనకరము.

1. ధర్మశాస్త్ర (ధర్మశాస్త్రము క్రియలకు సంబంధించిన) మూలమున ఏ నరుడును నీతిమంతుడని తీర్చబడడు (రక్షింపబడడు). కనుక రక్షణ పొందుటకై ధర్మశాస్త్రమునకు వేరుగా వేరొక నీతి కా(రా)వలసిన అవసరము ఏర్పడినది (రోమా. 3:19-21).

2. యేసుక్రీస్తునందు విశ్వాసము ద్వారా నమ్ము వారందరికి అది దేవుని నీతియైయున్నది. ఎందుకనగా అందరూ పాపముచేసి దేవుడు అనుగ్రహించిన మహిమను పొందలేకపోతున్నారు (రోమా. 3:22-23).

3. క్రీస్తు సిలువలో చేసిన కార్యమునుబట్టి ఈ నీతి వరముగా (దానముగా) విశ్వసించిన వారికి ప్రాప్తిస్తుంది (రోమా. 4:5,6,13; 5:17).

4. క్రీస్తులో మనలను వుంచుట అనే దేవుడు చేసిన ఈ కార్యము వలన క్రీస్తు మనకు నీతిగాచేయబడి వున్నాడు. అంటే మనము నీతిమంతులముగా తీర్చబడ్డాము.

పౌలు రోమా 10:3,4లో ఇశ్రాయేలీయులు ధర్మశాస్త్ర సంబంధముగా జీవించి నీతిమత్వమును పొందుటకు వెదికారు కాని, దేవుని అంగీకారమైన నీతికి వారు లోబడలేదు. కనుక నీతిమంతులుగా తీర్చబడలేదు అని వ్రాయబడినది. క్రీస్తు ధర్మశాస్త్రమునకు సమాప్తియై వున్నాడు. ప్రతి విశ్వాసికి నీతి నిమిత్తము క్రీస్తు ధర్మశాస్త్రమునకు సమాప్తియై వున్నాడు. నీతిని పొందుటకు ధర్మశాస్త్ర సంబంధమైన క్రియలతో పనిలేదు. ధర్మశాస్త్ర సంబంధమైన విధులన్నింటిని క్రీస్తు నెరవేర్చాడు (మత్తయి5:17). అయితే ఇప్పుడు విశ్వాసము ద్వారా క్రీస్తును మనకు నీతిగా పొందుచున్నాము. ధర్మశాస్త్ర సంబంధమైన క్రియలనుబట్టి మనుష్యుడు నీతిమంతుడుగా తీర్చబడడుగాని విశ్వాస మూలముగా నీతిమంతులుగా తీర్చబడుచున్నామని నమ్ముచున్నాము (గలతి. 2:16). ఎవరైనను క్రియల మూలముననే నిత్యజీవము పొందగలమని మొండిగా వాదించినట్లయితే క్రీస్తు ఈ లోకమునకు రావడము, చనిపోవడము, పునరుత్థానమవటము నిష్ప్రయోజనమే అని చెప్పుచున్నారన్న మాట. అసలు అలా బోధించేవారు వారి బోధ ప్రకారము వారు కూడా రక్షణ పొందలేరు. అసలు ఈ ప్రపంచంలో ఎవరూ రక్షణ పొందరు. అంతా కట్టకట్టుకుని నరకానికి వెళ్తారు. క్రీస్తు సిలువలో మరణించినది వ్యర్థమే! సాతానుడే గెలిచాడు అని బోధిస్తున్నారన్న మాట. ఈ విధమైన బోధ దేవుని దృష్టిలో ఘోరమైనది. ఎందుకనగా ఆయన తన మహాకృపలో అపారమైన ప్రేమలో మన రక్షణ కొరకు క్రీస్తు యేసులో సంపూర్తి చేసిన మహాయాగమును తృణీకరిస్తున్నారు. పౌలు దీనికి 'భిన్నమైన సువార్త' అని పేరు పెట్టారు. అంతమాత్రమే కాక అటువంటి బోధ చేయువారు శాపగ్రస్తులు అని వ్రాశారు (గలతి. 1:6-9).

**(ఇంకావుంది)**

# క్రిస్మస్ - యేసు ఎక్కడ?

ప్రభువునందు ప్రియ పరిశుద్ధత పాఠకులకు క్రిస్మస్ శుభాభివందనములు.

2017 డిసెంబర్ 25న క్రిస్మస్ వేడుకలు అయిపోయిన తరువాత మరలా ఎప్పుడో సంవత్సరానికి కదా ఈ ప్రపంచ పండుగ అని అనుకున్నాము. క్రిస్మస్ పండుగ ఫాస్ట్‌గా వచ్చేసింది. సంవత్సరకాలం ఇట్టే గడిచిపోయింది. వచ్చేసింది... క్రిస్మస్... యేసు జన్మదిన పండుగ... వచ్చేసింది...

ప్రపంచమంతా యేసుప్రభువా నీ జన్మదిన పండుగ ఎంతో సంబరంగా చేసికొని ఆనందిస్తున్నాము అని తమ కార్యముల ద్వారా అనగా, స్టార్స్, చర్చస్ అలంకరణ, ఇండ్లకు రంగులు వేయటం, ఖరీదైన వస్త్రాలు, మంచి భోజనాలు, బంగారు నగల అలంకరణ, క్రొత్త వస్తువులు కొనుక్కోవడం వంటి లోకసంబంధమైన కార్యక్రమాల ద్వారా తెలియజేస్తుంటాము.



అయితే ప్రాముఖ్యమైన విషయం ఏంటంటే ఈ పండుగ యేసు జన్మించిన పండుగ కనుక యేసును సంతోషపరచాలి. కానీ ఆ సంగతి ఎంతమంది గ్రహిస్తున్నారు? ఎవరి జన్మదిన వేడుకలో వారినే సంతోషపరచాలి, వారికి మంచి వస్తువులు కానుకలు, ఆభరణాలు ఇచ్చి సంతోష పరచాలి. మరి క్రైస్తవులు. మరి క్రైస్తవులు ఏంటి? యేసు జన్మదినమున ఆయనను సంతోషపరచకుండా వాళ్ళని వాళ్ళే సంతోషపరచుకుంటారు. సంతోషిస్తే పరవాలేదు కానీ, జన్మదిన కారకుడైన యేసుని బహుగా దుఃఖపరచి వాళ్ళే సంతోషిస్తున్నారు. ఇది ఎంత అన్యాయం. "అన్యాయస్తులు దేవుని రాజ్యంలో ప్రవేశింపనేరరు". ఈ పండుగ దినాన మనము అన్యాయం జరిగిస్తే పై మాట గుర్తుంచుకోండి.

అసలు మనం మనలని ఎల్లప్పుడు సంతోషింప చేసు కుంటాము కదా, ఈ ఒక్కరోజైనా యేసుని సంతోషపరచే విధంగా పండుగ చేసుకుంటే యేసు ఎంత ఆనందిస్తాడో కదా!. క్రిస్మస్ సందర్భంగా యేసుకి నూతన వస్త్రాలు, మంచి భోజనం, కానుకలు, ఆపదలో, ఇబ్బందులలో, అవమానములలో ఉన్నవారిని దర్శించి వారిని ఓదార్చి తగిన సహాయం చేయటం (నిన్నువలె నీ పొరుగు వారిని ప్రేమించుట), బీదలకి, దిక్కులేని వారికి మంచి వస్త్రాలు, భోజనాలు ఇస్తే యేసుకే ఇచ్చినట్లు కదా. అదే దేవుడు కోరేది (యాకోబు1:2). అలా చేస్తే దేవుడు ఎంత సంతోషిస్తాడో కదా! ఆయన సంతోషిస్తే మనకు ఎన్ని దీవెనలో. అయితే మనం యేసు జన్మదిన సందర్భంగా అధిక పాపములు చేసి ఆయనను రోజూ కంటే ఎక్కువగా దుఃఖపరు స్తున్నాము.

**క్రిస్మస్ సందర్భంగా మనం దేవుని దుఃఖపరచే విషయాలు :**

1. యేసుకి (పేదలకి) ఇవ్వవలసిన క్రొత్త వస్త్రాలు మనమే వేసుకుంటాము. కొంతమంది దయగలవారు పేదలకు చినిగినవి, పాతవి, పనికిరానివి పేదలకు (యేసుకి) ఇచ్చి, తాము ఖరీదైన వస్త్రాలతో అలంకరించుకుంటారు.
2. మంచి భోజనం మనకు. ఎంగిలి భోజనం అనగా మనం తినగా మిగిలిన భోజనం పేదలకి (యేసుకి).
3. త్రాగుడు, జూదము, వ్యభిచార సంబంధమైన క్రియలు ఆ రోజే ఎక్కువగా చేసి విరోధి అయిన సాతానుని సంతోషపరచి యేసుని బహుగా దుఃఖపరుస్తాము.
4. క్రిస్మస్ సందర్భంగా మంచి మంచి ఖరీదైన నగలు, వస్తు వాహనాలు ఇంటిలోనికి తెచ్చుకుంటాము కానీ యేసుని బయటనే నిలబెడతాము.
5. అసలు వెలుగైన క్రీస్తుని కాకుండా గాలికొడితే ఆరిపోయే క్యాండిల్స్‌తో సంబరపడతుంటాము (యోహాను1).
6. జన్మదిన కారకుడైన యేసు లేకుండానే క్రిస్మస్ వేడుకా? క్రీస్తులేని క్రిస్మస్ ఎంత విడ్డూరం! ఎంత అన్యాయం!

దయచేసి విజ్ఞులైన మీరందరూ ఆలోచించండి. ఈ క్రిస్మస్ అయినా క్రీస్తును సంతోషపరచే విధంగా జరుపుకుందాము. హృదయాలలో నివసించే యేసు హస్తకృత్యములలో నివసింపడు. మనం ఆలయాలని ఎంతో అలంకరించుకుంటాము కానీ, యేసు నివసించేది హృదయాలలో కనుక, మన హృదయాలను పవిత్ర పరచుకుందాము. యేసు నివసించునట్లుగా మన హృదయాలను అపవిత్రపరచే వాటిని (మార్కు 7:21) తొలగించుకొని యేసు మనలో జీవించునట్లు మన హృదయాలని పవిత్రపరచుకొని (నిర్గమ. 25:8) యేసుని సంతోషపరచి దీవెనలు పొందుదాము. యేసుని కలిగి యేసుతో క్రిస్మస్ పండుగ చేసికుందాము.

**స్త్రీల విభాగము**

# యేసు తల్లి మరియ



శ్రీమతి కె. రేచల్ జోసఫ్,
హన్నా ఉమెన్స్ ప్రెసిడెంట్

ప్రపంచములో అనేకమంది స్త్రీలు మరియమ్మ అని పేరు పెట్టుకుంటారు. కారణము యేసు తల్లియైన మరియమ్మే కేంద్ర బిందువు. ఈమె ఘనురాలైన స్త్రీగా ప్రపంచ వ్యాప్తంగా కొనియాడబడింది. లోకరక్షకుడు ఈ లోకంలో జన్మించుటకు దేవుడు ఆమెను ఒక సాధనంగా వాడుకున్నాడు. మరియమ్మను దేవుడు ఎన్నుకొనుటకు ఆమెలో ఉన్న శ్రేష్ఠమైన సద్గుణములను వాక్యములో నుండి తెలుసుకుందాము.

**దీనురాలు :** "నా ప్రాణము ప్రభువును ఘనపరచుచున్నది. ఆయన తన దీనురాలి దీన స్థితిని కటాక్షించెను" లూకా 1:46. దేవుడు మరియను ఎన్నుకొనుటకు మొదటి కారణం ఆమెలోని దీనత్వం. ఆమె మాటలలో దీనత్వం, ఆమె సమస్త నడవడికలో దీనత్వము. హృదయములను పరిశోధించు దేవుడు మరియలోని దీనత్వమును గమనించి ఆమెను ఎన్నుకున్నాడు. "ఆయన దీనులను ఉన్నత స్థలములలో ఉంచును" యోబు 5:11. దేవుడు మనలను వాడుకొని మన ద్వారా గొప్పకార్యాలు చేయించాలంటే మొదట మనలో దీనమనస్సు ఉండాలి. మరియమ్మ లోకరక్షకునికి తల్లి కాబోతున్నానని ఎరిగియు తన దీనస్థితిని గుర్తుంచుకున్నది. అందువలన ప్రభువు ఆమెను జ్ఞాపకముంచుకొనెను.

**పరిశుద్ధురాలు :** దేవుడు మరియను ఎన్నుకొనుటకు రెండవ కారణము ఆమెలోని పరిశుద్ధ జీవితం. మరియ కన్యక. ఆమె పురుషుని ఎరుగనిది. ఆమె తన కన్యత్వమును కాపాడు కొనినది. మరియ పరిశుద్ధత కలిగి జీవించుటకు తన్ను తాను దేవునికి సమర్పించుకొనినది. అందువలన దేవుడు ఆమె గర్భవాసములో నుండి ఈ లోకానికి రావడానికి ఇష్టపడ్డాడు.

**విధేయురాలు :** "ఇదిగో ప్రభువు దాసురాలను. నీ మాట చొప్పున నాకు జరుగును గాక! అనెను" లూకా 1:36. దేవుని దూత నీవు గర్భము ధరింతువని చెప్పినప్పుడు, అయ్యో, నేను కన్యకను నేనీ నిందను భరించలేనని ఎదురు తిరుగక దేవుని చిత్తమునకు అప్పగించుకొని విధేయత చూపెను. కన్య మరియ జీవించిన దినములలో ధర్మశాస్త్ర ప్రకారము అవివాహిత గర్భము ధరించినచో ఆమెను రాళ్ళతో కొట్టి చంపుతారు. కన్య మరియ కూడా అవివాహిత. అంతటి సంక్లిష్ట పరిస్థితులలో ఉండి కూడా "నీ చిత్తము చొప్పున జరుగును గాక" అని విధేయత చూపింది. ఘనతకు ముందు వినయముండును. సామెతలు 18:12.

**ప్రార్థనాపరురాలు:** ఆ దూత లోపలికి వచ్చి ఆమెను చూచి "దయాప్రాప్తురాలా! నీకు శుభము. ప్రభువు నీకు తోడైయున్నాడని చెప్పెను. లూకా 1:28. ఆమె ఒంటరిగా ప్రార్థిస్తున్నప్పుడు దేవుని దూత కనిపించి దేవుని తలంపులను బయలుపరచెను. మనము దైవ సన్నిధిలో కనిపెట్టినప్పుడు ప్రభువు తన ఉద్దేశ్యాలు, తలంపులు ఆయన చిత్తాన్ని బయలుపరుస్తాడు. గబ్రియేలు దూత మరియ దగ్గరకు వెళ్ళి "దేవుని వలన నీవు కృప పొందితివి" లూకా 1:30 అని చెప్పాడు. దేవదూతలను మనం ఎప్పుడు కలుసుకుంటాం? దేవుని సన్నిధిలో మనం ఎక్కువ సమయం గడిపినప్పుడు మాత్రమే వారిని కలుసుకుంటాం. దేవుని చిత్తము దేవుని ఆలోచనలు బయలుపరచబడాలంటే ఎక్కువ సమయం దేవుని సన్నిధిలో గడపాలి. మరియమ్మ దేవుని సన్నిధిలో గంటలు తరబడి గడుపుచు దేవదూతలతో సంభాషించి ఉండవచ్చును. మరియమ్మ జీవితం అందరికీ విశేషించి మహిళామణులకు ఆదర్శంగా ఉండాలి. అప్పుడు మన కుటుంబాలు మన జీవితాలు ఆశీర్వాదకరంగా ఉంటాయి. మరియమ్మ వలె దీనులమై, పరిశుద్ధులమై, విధేయులమై, ప్రార్థనాపరులమై ప్రభువుని వెంబడించి ప్రభువుకు ప్రియ బిడ్డలముగా జీవించి ఆయన పరమ రాజ్యమును పొందుకొనుమని ప్రేమతో మనవి చేయుచున్నాను. దేవుడు మిమ్ములను దీవించును గాక!

7

# మదర్ తెరీసా



బ్రదర్ కె.సామ్రాట్

అప్పుడు మదర్ తెరీసా తన రెండవ పిలుపును దేవుని చేతుల్లో వుంచి ముందుకు సాగింది. ప్రభువు ప్రణాళికలో వుంటే ఎలాగైనా జరుగుతుంది. కనుక తను మొదలు పెట్టే మిషనరీ యొక్క కాన్‌స్టిట్యూషన్ వ్రాయుట మొదలుపెట్టింది. మదర్ తెరీసా బయటకు వెళితే తనతో పదిమంది సిస్టర్స్ తనతో పని చేస్తామని స్వతహాగా ఒప్పుకుని మనస్పూర్తిగా రావాలి. అది ఒక సంవత్సర వ్యవధిలోనే జరగాలి. 1947 సంవత్సరమంతా ఎదురు చూసింది. ఆ సంవత్సరములోనే ఆగష్టులో ఇండియా రెండు ముక్కలై పాకిస్తాన్, భారత దేశాలుగా స్వాతంత్ర్యం పొందాయి. పాకిస్తాన్‌లోని హిందువులను ముస్లీం మతంలోకి మారాలని, భారత్‌లోని ముస్లీంలను హిందూమతంలోకి రావాలని గొడవలు జరుగు తున్నాయి. ఒకరికనొకరు చంపుకుంటున్నారు. ఎక్కడ చూసినా ప్రజలు సురక్షితమైన ప్రదేశాలకు పరుగెడుతున్నారు. అప్పటి పరిస్థితి పిచ్చెక్కినవారి ప్రవర్తనలా అనిపించింది. 1947 సెప్టెంబరు ఒకటిన గాంధీగారు కలకత్తాలో ఆమరణ నిరాహార దీక్ష పుచ్చుకున్నారు. 78 సంవత్సరాల వయసులో ఆయన తీసుకున్న నిర్ణయానికి బాధపడిన ఎందరో కరుడుగట్టిన నాయకులు ఆయన చెంత జేరి శాంతిని నెలకొల్పుతామని వాగ్ధానము చేశారు. ఆ విధంగా కలకత్తాలో అల్లరి తగ్గిందిగాని అనేక ప్రదేశాల్లో అదే పరిస్థితి నెలకొంది. జనవరి 30, 1948న గాంధీగారి హత్య జరిగింది. అదే సంవత్సరము ఆగష్టులో దేవుని కృప మదర్ తెరీసాపై ప్రసరించింది. దేవునికి వందనములు చెల్లించింది. చిట్టచివరకు మదర్ తెరీసాకు తన సొంత మిషనరీస్ ఆఫ్ ఛారిటీని మొదలుపెట్టుకొనవచ్చు అనే పర్మిషన్ రోమ్ నుండి వచ్చింది. దేవునికి వందనములు చెల్లించింది. మొదటగా తాను రోగులకు చికిత్స చేయు విధానాన్ని నేర్చు కొనుటకు పాట్నాలో వున్న సిస్టర్స్‌కు ఉత్తరం వ్రాసింది. వెంటనే వారి దగ్గర నుండి జవాబు వచ్చింది. రోగులను శుభ్రపరచుట, వారి గాయాల్ని కడిగి కట్లు కట్టుట, వారికి ఇంజక్షన్లు ఇచ్చుట మొదలగు అనేక విషయాలు నేర్చుకుంది. తాను స్థాపించే సంస్థలో సిస్టర్స్ ఉప్పు, అన్నముతోనే సరిపుచ్చుకొని అతి సాధారణ జీవితము గడుపుతారని అచ్చటి డాక్టర్‌తో అన్నప్పుడు, మదర్ తెరీసాకు మంచి సలహా ఇవ్వబడింది. ఉప్పు అన్నంతో వారి శరీరము కూడా రోగగ్రస్తమై రోగులకు సేవ చేయుట కాకుండా వారు కూడా భారమయ్యే పరిస్థితి వస్తుందని చెప్పారు. అప్పుడు మదర్ తెరీసా తన అభిప్రాయాన్ని మార్చుకుని మన శరీరము దేవునికి ఆలయమై వున్నదని గ్రహించారు. మనము ఆరోగ్యంగా వుండి చుట్టూ వున్న వారికి ఆరోగ్యం ప్రసాదించి సేవచేయవలెనని నిశ్చయించుకున్నది. తనతో వుండబోయే సిస్టర్స్‌కి మంచి క్రమశిక్షణ, బాలెన్స్‌డ్ డైట్, అచంచలమైన సేవా ధృక్పథం నేర్పించి ఆ సేవ ద్వారా యేసుప్రభువు ప్రేమ ప్రపంచ నలుదిక్కుల వ్యాపించాలని కోరుకుంది. తన కోరికలో స్వార్థం లేదు. ఎల్లప్పుడూ యేసుప్రభువే ఆమె హృదయంలో వుండి ఎలాంటి పరిస్థితినైనా చక్కబెట్టి ముందుకు తీసుకెళతారనే నిర్భయము. ప్రతిరోజు ఆమె ప్రార్థనలు దేవునికి చేరి తను చేయవలసిన పనులకు జవాబు లభించింది. పాట్నా నుండి తిరిగి కలకత్తాకు చేరుకుంది. డిసెంబరు 8, 1948న తాను ఒంటరిగా కలకత్తా వీధులలో సేవ ఆరంభించిన గొప్పదినము. అప్పటికే ఆమె 20 సం॥లు ఇండియాలో సేవ చేసింది. ఆమె స్కూలులో పని చేస్తున్నప్పుడు తను ప్రపంచంలో అందరికంటే సంతోషమైన వ్యక్తిగా అనుకునేది. కాని ఈనాటి ఈ సేవలో తన సంతో షము ఎన్నో రెట్లు పెరిగింది. రెండు వారాల తరువాత ఆమె ఎక్కడ నుండి ఏమి మొదలుపెట్టాలో నిర్ణయించు

కుంది. మోతీజిల్ అనే ముస్లీం మురికివాడలో తన పిలుపులోని సేవను ప్రారంభించాలని నిర్ణయించుకుంది. తన వద్ద వున్న కొన్ని రూపాయలతో ఒక రూమును అద్దెకు తీసుకుంది. ఆ తరువాత తన దగ్గర డబ్బులేదు. కాని దేవుడు ఇస్తాడు. తన భారమంతా దేవునిపైనే. ఆమె పిలుపులోని ప్రారంభాన్ని గమనిస్తే ఎంత చిన్నగా మొదలైందో చూశారా. ఎంతోమంది పేద ప్రజలు ఆమెను వింతగాను, అనుమానంతోను చూశారు. ఎందుకంటే ఒక యూరోపియన్ మహిళ ఆ విధంగా సేవ చేయుటకు ఎందుకు వస్తుంది అని. కొందరైతే ఆమెపై రాళ్ళు వేశారు.

21, డిసెంబరు 1948న మోతీజిల్ ప్రాంతంలోని మురికివాడలో తిరుగుతున్న అయిదుగురు పిల్లల్ని పోగుచేసి వారికి చదువు చెప్పాలని మొదలుపెట్టింది. ఆ బస్తీలోనే ఒక చెట్టుకింద కూర్చోబెట్టి నేలపై మట్టిలో బెంగాలీ అక్షరాల్ని వ్రాసి పిల్లల వ్రేలితో దిద్దించటం మొదలుపెట్టింది. ఆ పిల్లలకు మదర్ తెరీసా వద్ద వున్న ప్రేమను కనుగొని ప్రతిరోజు ఆమె కొరకై ఎదురు చూడటం మొదలుపెట్టారు. ఆమె చెప్పిన మొట్టమొదటి పాఠము ఏమంటే వారికి శుభ్రంగా వుండటం నేర్పించింది. తన స్వహస్తాలతో వాళ్లకు స్నానం చేయించి ఉతికిన బట్టలు వేసింది. ఇక జబ్బులు వారి దగ్గరకు రావు అనే విధంగా వాళ్ళను శుభ్రానికి అలవాటు చేసింది. అది చూసిన అక్కడి ప్రజలు ఆమెకు సహాయం చేయటం మొదలు పెట్టారు. ఒకతను ఒక బల్లతెచ్చి పెట్టాడు. మరొకతను ఒక కుర్చీ తెచ్చిపెట్టాడు. కొందరు ఆమెకు భోజనం పెట్టారు. ఒక వర్తకుని దగ్గరకు వెళ్ళి కొన్ని సబ్బులు దానంగా ఇవ్వాలని అడిగింది. పిల్లలకు పోషక ఆహారం ఇవ్వాలని భిక్షమెత్తింది. కొందరి సహాయంతో ప్రతిరోజూ మధ్యాహ్నం పిల్లలకు పాలు ఇవ్వటం మొదలు పెట్టింది. అనతికాలంలోనే 35మంది పిల్లలు తన స్కూలులో చేరారంటే ఎంత ఆశ్చర్యం. ఒక పారిస్ ప్రీస్ట్ ఫాదర్ వంద రూపాయలు దానం చేశారు. ఆశ్చర్య రీతిగా ఆమె రెండవ స్కూలు మొదలుపెట్టింది. అది విల్‌జాల బస్తీలో 20 మంది పిల్లలతో మొదలైంది. వాళ్ళంతా అక్షరాలు నేర్చుకుని చదువుకుంటున్నారు. ఎందరో స్వచ్ఛందంగా ఆమె సేవలో పాలిభాగస్తులైనారు. కొందరు పెద్దపిల్లలు వచ్చి పిల్లలకు అక్షరాలు నేర్పించేవారు. ఆ విధంగా రెండు స్కూళ్ళలో పిల్లలు యాభై చొప్పున పెరిగారు. ప్రతిరోజూ పిల్లలు పరిశుభ్రంగా వస్తుంటే మదర్ చూసి ఎంతో సంతోషించేది. ఆ పిల్లలు బూతు మాటలు మాని వేశారు. క్రమశిక్షణతో పెద్దల్ని గౌరవించటం మొదలుపెట్టారు. భిక్షమెత్తుకొని వచ్చిన డబ్బుతో ఆమె సేవ కొన సాగుతూ వుండగా ఒక ఫాదర్ ఆమెను తీవ్రంగా అవమానించారు. భిక్షమెత్తుటకు తన వద్దకు రావద్దని, భిక్షగాళ్ళంటే తనకు అసహ్యమని ఆయన తీవ్రంగా మాట్లాడారు. అదే సమయంలో మదర్ తెరీసా ఇన్స్‌పెక్టర్ ఆఫ్ స్కూల్స్ దగ్గరకు వెళ్లి తనకు గవర్నమెంటు నుండి సహాయం చేయాలని అభ్యర్థించింది. భిక్షమెత్తుకోవడం చాలా కష్టమేగాని దాహముగొనిన యేసుప్రభువు కొరకు ఎంత కష్టమైనా చేయడానికి ఎల్లప్పుడూ సిద్ధమే అని మదర్ తెరిసా వుండేది. "I Thirst" అనే ప్రభువు మాట మదర్ తెరీసాకు ఎంతో ఇష్టమైనది.

**(సశేషం)**



**పాఠకులకు, చందాదారులకు,**

**ప్రకటన కర్తలకు, శ్రేయోభిలాషులకు**

**క్రిస్మస్ మరియు**

**నూతన సంవత్సర శుభాకాంక్షలు!!**



**- ఎడిటర్ మరియు సిబ్బంది**

# పాపుల రక్షకుడేసు



రెవ.డా॥ కె.జోసఫ్

యేసుప్రభువు ఈ లోకమునకు పాపులను రక్షించుటకు వచ్చినవాడు (1తిమో. 1:15). యేసుప్రభువు ఈ లోకము లో జన్మించి తన గొప్ప క్రియల వలనగాని, అద్భుతాల వలనగాని దేవుడు కాలేదు. అసలు ఈయన పుట్టక ముందు కొన్ని వేల సంవత్సరముల నుండి ఆయా దేశాలలో ఆయా మత ప్రవక్తలు "యేసు" అనే లోకరక్షకుడు పుట్టునని ప్రవచించారు. పాపక్షమాపణ రక్తప్రోక్షణ వలననే కలుగునని కూడా వేదాలు చెపుతున్నాయి. ధర్మశాస్త్ర ప్రకారము సమస్త వస్తువులు రక్తముచేత శుద్ధి చేయబడు ననియు, రక్తము చిందింపకుండ పాప క్షమాపణ కలుగదని యు సామాన్యముగా చెప్పవచ్చును. అందువలననే ఆయా దేశాలలో జంతుబలులు జరుగుతుండేవి. ఇప్పటికి కూడా జరుగుతునే వున్నాయి. అయితే ఆ రక్తము పవిత్రమైన రక్తముగా ఉండాలి. అందుకని జంతువులలో, పక్షులలో కొన్నిటిని పవిత్రమైన వాటిగా ఎంచి వాటిని బలి ఇస్తుండేవారు. కొంతమంది చిన్నపిల్లలను పసికందులను కూడా బలి ఇచ్చేవారు. ఎందుకంటే వారికి ఏ పాపము లేదని వారి నమ్మకము. అయితే మానవుడు జన్మతః పాపి అని వారు గ్రహింపరు. అసలు భూమి మీద జంతువులు కానీ, పక్షులు కానీ, మరేదైనను పవిత్రమైనది కాదు.

అయితే దేవుడు మనలని ప్రేమించి, మనం బలహీను లమని, మంటివారమని, మనం ఏమి చేసినా అంటే ఎన్ని యజ్ఞాలు, యాగాలు చేసినప్పటికీ మన పాపముల నుండి మనం విడుదల పొందలేమని ఎరిగి, తన కుమారుని పాపపరిహారార్థం పంపుటకు కాలము సంపూర్ణము కాలేదు గనుక జంతుబలికి, పక్షులబలికి ఒప్పుకున్నాడు. "గత కాలములో సమస్త జనులను తమ తమ మార్గములయందు నడువనిచ్చెను'' (అపొ.కార్య. 14:16).''ఆ అజ్ఞాన కాలములో దేవుడు చూచి చూడనట్లు ఊరకుండెను" (అపొ.కార్య.17:30), "కాలములు సంపూర్ణ మైనప్పుడు దేవుడు తన కుమారుని పంపెను" (గలతి.4:4). అంతేకాక దేవుడు నరబలిని కోరడు. కరుణామయుడైన దేవుడు మన పాప విముక్తి కొరకు కాలములు సంపూర్ణమైన పిమ్మట తన కుమారునే పంపవలసి వచ్చింది.

"దేవుడు లోకమును ఎంతో ప్రేమించెను. కాగా ఆయన తన అద్వితీయ కుమారునిగా పుట్టిన వాని యందు విశ్వాస ముంచు ప్రతివాడును నశింపక నిత్యజీవము పొందు నట్లు ఆయనను అనుగ్రహించెను" యోహాను 3:16

యేసే నిజమైన లోకరక్షకుడు పాపహరుడు అని మన హిందూ మత గ్రంథాలలో ఉన్న ఋజువులు ఈ క్రింద ఇయ్యబడినవి జాగ్రత్తగా పరిశీలించండి. అన్ని మతాలలో పాపపరిహారమునకు రక్తప్రోక్షణ అవసరమని వ్రాయబడి ఉన్నది. అయితే ఆ రక్తము పాపరహితంగా ఉండాలి. సృష్టిలో ఏ ప్రాణి పాపము లేకుండా రాలేదు. అందుకని

### మన వేదాలలో...

"తైత్తిరియా అరన్యక" 3వ వచనములో "సర్వపాప పరిహారో రక్తప్రోక్షణమావశ్యం". అంటే పాపక్షమాపణ రక్త ప్రోక్షణ వలననే జరుగుతుంది అని అర్థం. అయితే ఆ రక్తం పాపంలేని పవిత్రప్రాణిదై యుండవలెను. ప్రపంచంలో ఏ మనిషిగాని, జంతువుగాని పాపరహితమైనదిగా లేదు కనుక మరలా తైత్తిరియా అరన్యక 4వ వచనములో "తద్ రక్తం పరమాత్మనా పుణ్యదాన బలియాగము" అనగా ఆ రక్తం దేవునిదే అయివుండవలెను" అని వ్రాయబడి యున్నది. పురుష సూక్త ఏమని చెబుతుందంటే పురుష

ప్రజాపతి బలికంటే వేరే మార్గములేదని చెబుతుంది.

"పురుషా వావా యజ్ఞ చందోక్య" ఉపనిషద్. పరమ పురుషుడైన దేవుడే బలికావలెను. రిగ్వేద ప్రకారం పాప పరిహారార్ధ బలి చేయబడే పురుషకి కావలసిన యోగ్యతలు.

**1. నిష్కళంక పురుష :** కాత్యానాస్రతో సూత్రము 6వ అధ్యాయములో జంతువులలోని నిష్కళంకమైనవి ఉండవు. కనుక వాటిని శుద్ధి చేయుటకు నిప్పు నీరులో శుద్ధి చేయవలయును.

**2. బలి చేయబడే పురుష ప్రత్యేకించబడాలి :** గుఱ్ఱమును బలి చేయనప్పుడు అది మిగతా వాటన్నిటి నుండి వేరు చేయవలెను. అందుకు గుర్తుగా ఒక చిన్న ముండ్ల పొద (అల్లిక)ను ఆ గుర్రము తలమీద సాధారణంగా వుంచుతారు. సత్పతా బ్రాహ్మణ 13వ కాండ 6:22లో ఆ గుర్రపు తలను పురుషగా పరిగణించాలని చెప్పబడింది.

**3. ఈ పురుష తన స్వంత వారిచేత అంగీరింపబకూడదు.** ఈ బలిపశువు తన తల్లి, తండ్రి, అన్నదమ్ములు అక్కచెల్లెలు మరియు స్నేహితులచే నిరాకరింపబడవలెను అని ఐతర్వ బ్రాహ్మణ 2:16లో వ్రాయబడివుంది.

**4. యజ్ఞ పురుష ఈ బాధలను మౌనంగా సహించాలి:** ఋగ్వేద 5:46లో నాకు బాగుగా తెలిసే నేను కాడిని తగిలించుకున్నాను మరియు నేను విడుదల కోరలేదు వెనక్కి తిరుగనూలేదు.

**5. పురుష ఒక స్థంభమునకు కట్టబడాలి:** సతపతా బ్రాహ్మణలో బలిపశువును స్థంభమునకు కట్టబడకుండా బలిచేయకూడదు. న-వరుతే-యూపాల్-పసుమ్-అలబాతే కరాచన (111-7:3-1). అంటే బలిచేయక ముందు ఆ బలిపశువు ఖచ్చితంగా ఒక గుంజకు కట్టివేయబడాలి. ఇది చాలా ముఖ్యము. ఆ గుంజ 'యూపస్థంపా' (బలిచేసే స్థంభము పేరు).

**6. బలికాబడే నరుని యొక్క రక్తము కారవలెను:** బృహద్-అరణ్యక-ఉపనిషద్ (3.9.28.2) లో ఏమి చెపుతుందంటే "త్వచా-ఎవాస్యా-రుధిరమ్-ప్రస్యోంది- త్వచా-ఉతృతా-తప్మాత్తదరున్నాత్-ప్రయితి-రసో-విరుక్షాది-వాహతాత్"

నరుకబడిన చెట్టు నుండి రసమేవిధంగా కారుతుందో ఆ విధంగానే పురుష రక్తం కారుతుంది.

**7. బలిపశువు యొక్క ఎముకలు విరువబడకూడదు.**

ఐతరేయ బ్రాహ్మణ 2:6లో బలి కార్యక్రమము చేసే వ్యక్తి ఆ బలిపశువులోని 26 ప్రక్కటెముకలను విరగకుండా వేరుపరుస్తాడు.

**8. బలికాబడిన పురుష మరలా జీవించాలి.**

"బృహద్-అరణ్యక-ఉపనిషద్
యద్-వృక్షో-వృక్షనో-రోహితి-ములనా
వలౌరహపున-మర్తీయ-స్విన్ మృత్యునా
వృక్న-కస్మానమోలాత్-ప్రరోహతి
రెతౌస-ఇతి మానోకేట-జీవాతస్తాల్
ప్రజాయతె-ధనరుహ్-ఎ-ఐవా వాయి క్రవ్
వృక్షో-అన్‌జప్సా-ప్రెత్య-సంభలితా"

దీనిభావమేమంటే - చెట్టు నరకబడితే అది వేరు వలన మరలా మరలా చిగురిస్తుంది. అయితే మర్త్యుడైన మానవుడు చనిపోతే ఇక జీవించడు. జీవించడానికి వేరు ఉండదు. మరణించిన వ్యక్తిలో నుండి ఏ విధమైన జీవము గలది రాదు. మనిషి పుట్టటానికి 'వీర్యము' కావాలి. అయితే మరణించిన వ్యక్తిలో నుండి ఏ వీర్యము రాదు. అయితే 'పురుష' అనబడే ప్రజాపతి స్వయంగా తానే బ్రతుకుతాడు. (చనిపోయి తనకు తానే జీవిస్తాడు).

**9. ఆ పురుష యొక్క శరీరము భక్తులు ఆరగించాలి :**

సత్పతౌ బ్రాహ్మణ (5.1.1.1.2)లో ప్రజాపతి తనకు తానే వారికి సమర్పించుకున్నాడు అని వ్రాయబడింది. కనుక ఆ అర్పణ వారి ఆహారము.

**10. ఈ త్యాగము అందరి కొరకు :**

పురుష సూక్త 8వ అధ్యాయములో ఇలా వుంది.
తస్మాద్ యజ్ఞాల్ సర్వాహుతౌ-పసుద్‌తన్నుకార్కె
వోయార్యా-నానన్‌యాన్-గ్రామ్యాస్కా-ఎ

ఈ బలివలన నెయ్యి చల్లుట అన్ని రకముల జంతువులు ఆకాశంలోని, అడవులలోనివి పుట్టుకు వచ్చినవి నెయ్యి చల్లుట మూలమైన బలికి సాదృశ్యము. పురుష సూక్తలోని 9వ వచనము ఏమంటే, ఈ బలి వలన పురుష తన సర్వస్వము అర్పించియున్నాడని 'ఋగ్, సామ, యజుర్వే

దాలును మరియు చాందస్‌లోను వ్రాయబడి వుంది.

పాపపరిహారార్ధబలిగా బలి చేయబడే వ్యక్తికి మన వేదముల ప్రకారము ఉండవలసిన 10 యోగ్యతలు ఎంత ఖచ్చితంగా యేసుకు ఉన్నవో లేవో పరిశీలించండి.

**1. యేసులో ఏ పాపము లేదు :**

**పాతనిబంధన ప్రకారము–** కళంకమున్న దానిని మీరు అర్పింపకూడదు. అంది అంగీకరించబడదు (లేవి. 22:20). "అది మగదేకాని, ఆడుదేకాని నిర్దోషమైనదిగా ఉండవలెను" (లేవీ. 3:11).

**క్రొత్తనిబంధన ప్రకారము–** ఆయనలో (యేసులో) ఏ పాపము లేదు. హేరోదు రాజు కోర్టులోను, పిలాతు కోర్టులోను యేసులో ఏ దోషము లేదని తీర్పు చెప్పటం జరిగింది. మత్తయి 27:24 4వపాదము "నీతిమంతుని రక్తమును" లూకా 23:14,15 ఈ మనుష్యునియందు నాకు ఏ నేరము కనబడలేదు. 15వ. హేరోదునకు కూడా ఏ దోషము కనబడలేదు.

**2. యేసుక్రీస్తు ఇతరుల నుండి ప్రత్యేకించబడిన వాడు:**

యోహాను 19:2లో ఆ రాణువ వారు ముండ్లతో అల్లిన కిరీటము యేసు శిరస్సున నుంచి ఊదారంగు వస్త్రము ఆయనకు తొడిగించి యేసుని ప్రత్యేకపరచెను (యోహాను 19:2).

**3. యేసు తన స్వజనులచే తిరస్కరించబడ్డాడు:**

ఆయన తన స్వకీయుల యొద్దకు వచ్చెను. ఆయన స్వకీయులు ఆయనను అంగీకరించలేదు (యోహాను 1:11). అతడు తృణీకరింపబడిన వాడాయెను. మనుష్యుల వలన విసర్జింపబడిన వాడాయెను (యెషయా 53:3). ఆఖరికి తండ్రిచేత కూడా విడువబడిన వాడాయెను. నా దేవా నా దేవా నన్నేల చేవిడితివి (మత్తయి 27:46).

**4. యేసు నిశ్శబ్దంగా శ్రమలను అనుభవించాడు:**

అతడు దౌర్జన్యము నొందెను. బాధింపబడినను నోరు తెరవలేదు... మౌనంగా ఉండునట్లు అతడు నోరు తెరువ లేదు (యెషయా 53:7).

**5. యేసు బాధింపబడినాడు :**

ఉత్సవబలి పశువును త్రాళ్ళతో బలిపీఠపు కొమ్ములకు కట్టుడి (కీర్తన 118:27)

**6. యేసుక్రీస్తు తన రక్తము చిందించినాడు:**

ఆయన సిలువకు మేకులతో కొట్టబడి రక్తము చిందించాడు. మేకల యొక్కయు కోడెల యొక్కయు రక్తముతో కాక (పాపములను ఎన్నటికీ తీసివేయలేని జంతువుల రక్తముతో కాక) తన స్వరక్తముతో ఒక్కసారే పరిశుద్ధ స్థలములో ప్రవేశించెను.

**7. ఆయన ఎముకలలో ఒక్కటైనను విరువబడలేదు** (యోహాను 19:33)

**8. యేసుక్రీస్తు మరణమును జయించి తిరిగి లేచెను :**

దీనికి బైబిల్‌లో అంటే సత్యవేదంలో ఎన్నో ఋజువులు ఉన్నాయి. అపొ.కార్య. 10:40, 1కొరింథీ. 13:20.

**9.** యేసు తన శరీరమును తినుటకు విశ్వాసులకు ఇచ్చారు. వారు భోజనము చేయుచుండగా యేసు ఒక రొట్టె పట్టుకొని విరిచి వారికిచ్చి ఇది మీ కొరకైన నా శరీరము. మీరు తీసికొని తినుడి (మత్త. 26:26–27).

**10. యేసుక్రీస్తు అందరికి ప్రభువు :**

అందరి వాడు. మన అందరి కొరకు తన కుమారుని బలిగా ఇచ్చిన దేవుడు... (రోమా 8:32).

పైన చెప్పబడిన పది యోగ్యతలు క్రీస్తుకే సరిపోయినవి. కనుక పాప పరిహారుడు, దేవుడు క్రీస్తే. విజ్ఞులైనవారు ఆలోచించండి.

## Let us Celebrate Christmas with Jesus



## -: పాఠకులకు గమనిక :-

ఫేస్‌బుక్, ఆన్‌లైన్ తెలుగుబైబిల్ వెబ్ సైట్, బైబిల్ క్విజ్ ద్వారా ఒక సంవ త్సరం పాటు ఉచితంగా పత్రిక పొందు తున్న పాఠకులకు సంవత్సరం ముగిసిన వెంటనే వారికి పత్రిక నిలిపివేయడం జరుగుతుంది. కాబట్టి ముందుగానే సంవత్సర చందా రూ.200/- కట్టి రెన్యువల్ చేసుకోవడం ద్వారా 2 సంవత్సరాలు పత్రిక పంపబడుతుంది. పాఠకులు సహృదయంతో అర్థం చేసుకొని వెంటనే సంవత్సర చందా పంపగలరు. –ఎడిటర్

## చందాదారులకు జన్మదిన ప్రకటనలు ఉచితం

మీ లేదా మీ కుటుంబ సభ్యుల యొక్క 5వ తేదీ తర్వాత తేదీలలోని సందర్భాలను మాత్రమే పంపించాలి. ఫోటో ప్రచురించాలంటే ఫుల్ ఫోటోని Whatsapp ద్వారా 9440217726కి లేదా ఈ–మెయిల్ ద్వారా holiness.ierf@gmail.comకి పంపాలి. పోస్ట్‌లో పంపకూడదు.

## పాఠకుల పేజి

'పరిశుద్ధత' పత్రికలో **'పాఠకుల పేజీ'** అనే శీర్షిక ప్రారంభించుచున్నాము. ఈ పేజీ పూర్తిగా పాఠకులకు కేటాయించబడినది. ఈ పేజీలో మీ కుటుంబ సభ్యుల యొక్క పుట్టినరోజు, పెళ్ళిరోజు వేడుకలకు సంబంధించి వారికి పత్రికా ముఖంగా శుభాకాంక్షలు తెలియ జేయవచ్చును. మీ కుటుంబంలోని యువతీ యువకుల వివాహ సంబంధ సమాచారం అలాగే సువార్త సభల సమాచారం, పదవీ విరమణ సమాచారం, జ్ఞాపకార్థ కూడికల సమాచారం కూడా పంపవచ్చు. పత్రిక గురించి మీరు వ్రాసే ఉత్తరాలు కూడా ఈ శీర్షికలో ప్రచురించబడతాయి. అయితే ఈ అవకాశం ఉపయో గించదలుచుకునే వారు చందాదారులై ఉండాలి. పత్రికకు కట్టిన చందా మొత్తాన్నిబట్టి వారికి స్థలం కేటాయించబడు తుంది. సంవత్సర చందాదారులకి పేజీలో 1/4, రూ. 500 కట్టిన వారికి 1/2 పేజీ, రూ. 1000 కట్టిన వారికి ఫుల్ పేజీ కేటాయించబడును. రూ. 2000 కట్టిన వారికి టైటిల్ (కలర్) లోపలి పేజీలో 1/2 పేజి. రూ.5000 కట్టిన వారికి టైటిల్ లోపలి ఫుల్ పేజీ కేటాయించ బడును. ఈ అవకాశం సంవత్సరంలో ఒక్కసారి మాత్రమే ఉచితంగా ఇవ్వబడు తుంది. ప్రతినెలా 5వ తేదీ తర్వాత తేదీలలోని సంధర్భాలను మాత్రమే పంపించాలి. ఫోటో ప్రచురించాలంటే మీ ఫోటోని **Whatsapp** ద్వారా 9440217726కి లేదా ఈ–మెయిల్ ద్వారా holiness.ierf@gmail.comకి పంపాలి.

మీరు ఒక గొప్ప సాక్ష్యము కలిగి ఉండ వచ్చు. మీ సాక్ష్యము ద్వారా కొంతమంది మారవచ్చును లేదా విశ్వాసములో బలపడవచ్చు. అటువంటి గొప్ప సాక్ష్యములు మాకు పంపించండి. మేము వాటిని ప్రచురిస్తాము.



శ్రీమతి మాధురి మరియన్

# రక్షకుని బయలుపరచిన గ్రంథము - బైబిలు

"మా మట్టుకు మేము విని ఈయన నిజముగా లోక రక్షకుడని తెలిసికొని నమ్ముచున్నామనిరి (యోహాను4:42)

బైబిలు ద్వారా యేసుక్రీస్తు రాలేదు కాని, యేసుక్రీస్తు ద్వారానే బైబిలు మనకు అనుగ్రహించబడినది. కాని యేసు క్రీస్తు గూర్చి సంపూర్ణ సత్యము సత్యవేదములో సవివరముగా వివరించబడెను. ఆయన సంపూర్ణ దేవుడైయుండి సర్వలోక మానవకోటి పాపపరిహారార్థమై ఈ లోకములో మానవుడుగా అవతరించెను. ఆయనయందు దైవత్వము మానవత్వము ఏకీభవించెను.

### ఆయన దైవత్వము

**1. ఆయన సర్వకాలములోనున్నవాడు:** నిత్యుడు ఆయన అన్నిటికంటే ముందుగా వున్నవాడు (కొలస్సీ. 1:17). ఆయన యుగయుగములకు సజీవుడైయున్నాడు (ప్రక. 11:18). "నేనే అల్ఫాయు, ఓమెగయు, మొదటి వాడను, కడపటివాడను, ఆదియు అంతమునైయున్నాను" (ప్రకటన 22:13).

**2. ఆయన సర్వసృష్టికర్త:** సమస్తము ఆయన మూలముగా కలిగెను. కలిగియున్నదేదియు ఆయన లేకుండ కలిగియుండ లేదు (యోహాను 1:1-3) లోకమాయన మూలముగా కలిగెను (యోహాను1:10). "ఏలయనగా, ఆకాశమందున్నవియు, భూమియందున్నవియు, దృశ్యమైనవిగాని, అదృశ్యమైవి గాని అవి సింహాసనములైనను, ప్రభుత్వములైనను సర్వమును ఆయన ద్వారాను ఆయననుబట్టియు సృజింపబడెను (కొలస్సీ. 1:16)

**3. ఆయనే సమస్తమునకు ఆధారభూతుడు:** (కొలస్సీ1:17) భూమి, ఆకాశములోని సమస్త మండలముల సర్వమునకు ఆయనే ఆధారభూతుడైయున్నాడు. తన మహత్తుగల మాటచేత సమస్తమును నిర్వహించుచున్నాడు (హెబ్రీ. 1:4) అనగా జరిగించుచున్నాడు. సృష్టిక్రమము చొప్పున గ్రహములు తమ తమ పథములలో నియమింపబడిన కాలములో జరుగును. సూర్యుడు భూమిని ఆకర్షించును. భూమి చంద్రుని ఆకర్షించును, ఈలాగు ఒకదానితో ఒకటి ఆకర్షణ శక్తి కలిగించి జరిగించుచున్న వాడు ప్రభువైన యేసుక్రీస్తే!

**4. ఆయన సర్వాధికారి :** శరీరమునుబట్టి క్రీస్తు వీరిలో పుట్టెను. ఈయన సర్వాధికారియై దేవుడైయుండి నిరంతరము స్తోత్రార్హుడైయున్నాడు (రోమా 5:9).

ఆయన రోగములపై, మరణముపై అధికారము కల వాడు. గ్రుడ్డివారు చూపు పొందుచున్నారు, కుంటివారు నడచుచున్నారు, కుష్ఠరోగులు శుద్ధులగుచున్నారు, చెవిటివారు వినుచున్నారు. చనిపోయిన వారు లేపబడుచున్నారు. బీదలకు సువార్త ప్రకటింపబడుచున్నది (మత్తయి 11:5). యోహాను 11:43,44 నాలుగు దినముల క్రితము చనిపోయి సమాధి చేయబడిన లాజరును బ్రతికించెను. సృష్టిపైన అధికారము కలిగియుండెను. ఆయన గద్దింపగా గాలియు, సముద్రమును నిమ్మళమాయెను (మత్తయి 8:26,27). సముద్రము మీద నడిచెను (మత్తయి 14:24-27). నీళ్ళను ద్రాక్షారసముగా మార్చెను. ఐదు రొట్టెలు, రెండు చేపలు ఐదువేలమందికి పంచిపెట్టి మిగిల్చెను. మార్కు 6:38-44. ఆయన దురాత్మలపై అధికారము కలిగిన వాడు. సేన అను దయ్యములు పట్టిన వానిని బాగుచేసెను. ఏడు దయ్యములు పట్టిన మగ్దలేనే మరియను బాగుచేసెను. లూకా 8:2; 27-39. పాపములు క్షమించుటకు అధికారము కలవాడు (మార్కు 21:10). తీర్పు తీర్చుటకు అధికారము గలవాడు (యోహాను 5:22,23)

**5. ఆయనే సర్వశక్తి సంపన్నుడు:** "సమస్తమును తనకు లోబరుచుకొన జాలిన శక్తినిబట్టి ఆయన మన దీన శరీరమును తన మహిమగల శరీరమునకు సమరూపము గలదానిగా మార్చును" (ఫిలిప్పీ. 3:21)



# రక్షకుడు

శ్రీమతి కమలా సామ్రాట్

యేసుక్రీస్తు అను గ్రీకు పదములకర్థమేమనగా 'రక్షణాభిషిక్తుడు'. తన ప్రజలను వారి పాపముల నుండి ఆయనే రక్షించును గనుక ఆయనకాపేరు పెట్టబడెను (మత్తయి 1:21). పాపులకు ప్రతిగా విమోచన క్రయధనముగా తన ప్రాణము నిచ్చుటకై క్రీస్తు సిలువ వేయబడెను (మత్తయి 20:28). తన ప్రాణము బలిగా పెట్టుటకును దానిని తిరిగి తీసికొనుటకును తనకు అధికారము కలదని క్రీస్తు చెప్పెను (యోహాను 10:17). రక్తము చిందింపకుండా పాపక్షమాపణ కలుగదు (హెబ్రీ. 9:22). కనుక క్రీస్తు సిలువ వేయబడెను.

కృపాసత్యముల వలన దోషమునకు ప్రాయశ్చిత్తము కలుగును (సామెతలు 16:6). ప్రాణదానము చేయనిదే ప్రపంచమునకు పుణ్యము లేదు. మరియు కృపాసత్యములు కలిసికొనవు. కాబట్టి క్రీస్తు సిలువ వేయబడెను.

ప్రజాపతి మరణమును జయించి మానవునకున్న మరణ భయమును బాపవలసియున్నది. కావున ఆ పిల్లలు (మానవులు) రక్తమాంసములుగలవారైనందున ఆ ప్రకారమే మరణము యొక్క బలముగల వానిని అనగా సాతానును మరణము ద్వారా నశింపజేయుటకును, జీవితకాలమంతయు మరణ భయముచేత దాస్యమునకు లోబడిన వారిని విడిపించుటకును, ఆయన కూడ రక్తమాంసములలో పాలివాడాయెను (హెబ్రీ. 2:13,14). కాబట్టి మరణమును జయించి మరణ దాసత్వము నుండి మర్త్యులను రక్షించుటకు క్రీస్తు సిలువ వేయబడెను.

పూర్వకాలమందు ఆర్యులేమి, అనార్యులేమి, యూదులేమి యొనర్చిన ఆయా యజ్ఞయాగములు రాబోవు దాని ఛాయయేగాని నిజస్వరూపము క్రీస్తులో యున్నది (కొలస్సీ. 2:17). కావున వాటికి సంపూర్ణత కలిగించుటకై క్రీస్తు సిలువ కప్పగించుకొనెను. క్రీస్తు మన పాపముల నిమిత్తమై సదాకాలము నిలుచు ఒక్కబలిని అర్పించి ఒక్క అర్పణచేత ఈయన పరిశుద్ధపరచబడిన వారిని సదాకాలమునకు సంపూర్ణులనుగా చేసియున్నాడు (హెబ్రీ. 10:10-14).

సకల మానవులు పాపపురుషుని జయించలేక ఓడిపోయిరి. క్రీస్తు ఆ పాపపురుషుని జయించి సిలువచేత ఓడించి వాని ప్రధానులను, అధికారులను నిరాయుధులుగా చేసి జయోత్సవముతో వారిని పట్టి తెచ్చి బాహాటముగా కనుపరచుటకై సిలువ వేయబడెను (కొలస్సీ. 2:15).

మన పాపముల వలన మనము దేవునికి శత్రువులమై యుండగా క్రీస్తు మరణము ద్వారా మనము దేవునితో సమాధానపరచబడినవారమై, ఆయన జీవించుటచేత మరి నిశ్చయముగా రక్షింపబడుదుము (రోమా 5:10). క్రీస్తు అన్నిటికంటే ముందుగా ఉన్నవాడు. ఆయనే సమస్తమునకు ఆధారభూతుడు. ఆయనయందు సర్వసంపూర్ణత నివసింపవలెననియు, ఆయన సిలువ రక్తముచేత సంధిచేసి ఆయన ద్వారా సమస్తమును అవి భూలోకమందున్నవైనను పరలోకమందున్నవైనను వాటినన్నిటిని ఆయన ద్వారా తనతో సమాధానపరచుకొనవలెననియు తండ్రికి అభీష్టమాయెను. గనుక క్రీస్తు సిలువ వేయబడెను (కొలస్సీ. 1:17,22)

అందరి కొరకు ఒకడు మృతినొందెను గనుక అందరును మృతినొందిరనియు, జీవించు వారికమీదట తమ కొరకు కాక తమ నిమిత్తము మృతినొంది తిరిగి లేచిన వానికొరకే జీవించుటకు క్రీస్తు అందరి కొరకు మృతి నొందెననియు నిశ్చయించు కొనుటకై యేసు సిలువ వేయబడెను (1కొరింథీ. 5:14)

**Wish You Happy Christmas & New Year**

చిన్నపిల్లల పేజి

# క్రిస్మస్ - వాస్తవగాధ

పిల్లలూ బాగున్నారా? క్రిస్మస్ పండుగ వచ్చేసింది. మరి అందరూ కొత్తబట్టలు కొనుక్కొని, పిండివంటలు చేసుకొని, గ్రీటింగ్‌కార్డ్స్ పంచుతూ బిజీబిజీగా ఉంటారు కదా! అయితే పేరుకే యేసు పుట్టినరోజు, ఈ బిజీలో యేసుప్రభువును జ్ఞాపకం కూడా చేసుకోరు. అవునో కాదో ఈ కథ చదివితే మీకే తెలుస్తుంది

ఐర్లాండు దేశంలోని ఒక పెద్ద పట్టణములో ఫుల్ ఫుల్వోన్ కృశ్చవ్ అనే ఒక గొప్ప ధనవంతుడు ఉండేవాడు. అతనికి అన్నీ సౌకర్యాలు ఉన్నాయి కానీ సంతానము లేదు. అందుకని ఆ భార్యాభర్తలు ఎప్పుడూ దుఃఖంతో జీవిస్తూ ఉండేవారు. సంతానము కొరకు వారు చేయని పూజలు, వ్రతాలు లేవు. ఎట్టకేలకు ఒక ఫాదరు వారి గృహాన్ని దర్శించి ప్రార్థనలు జరిపించి మీరు ఈ విధంగా జీవించినట్లయితే దేవుడు సంతోషించి మీ కోరిక తీరుస్తాడు అని చెప్పాడు. వారు ఆ విధంగానే ఎంతో భక్తిశ్రద్ధలతో ఆయన చెప్పిన విధంగా చేయటం వలన దేవుడు సంతోషించి వారికి చక్కని మగ సంతానాన్ని ప్రసాదించాడు. ఇక వారి సంతోషానికి పట్టపగ్గాలు లేవు. పిల్లవాడే వారి సర్వస్వము. ఎప్పుడూ ఆ బాబుని గురించే వారి ధ్యాసంతా. అన్నీ ఆ బాబు కొరకే చేసేవారు. ఆ బాబు పేరట ఒక పెద్ద ఇల్లు, మంచి గుఱ్ఱపు బగ్గీ (అప్పుడు ధనవంతులు గుఱ్ఱపు బండ్ల మీదే ప్రయాణం), మంచి మంచి జాతి గుఱ్ఱాలు ఆ విధంగా ఎన్నో పిచ్చిపిచ్చిగా చేసేవారు.




బాబు మొదటి జన్మదినము వచ్చింది. ఆ వేడుక ఆడంబరంగా జరిపించాలని నిశ్చయించి ఎంతోమంది ధనవంతులైన తమ బంధువులను, వ్యాపారస్థులను, నగర పాలకులను ఆహ్వానించి గొప్ప విందు కార్యక్రమము ఏర్పాటు చేశారు. ఇంటి నిండా పనివారే. ఆ రోజు చాలా హడావిడిగా వుంది. మంచి ఖరీదైన వంటకాలు చేయటంలో కొందరు, అతిథులను ఆహ్వానించడంలో కొందరు, ఇంటి అలంకరణలో కొందరు మునిగిపోయి వున్నారు.

సాయంత్రం 5 గంటలకే చీకటి పడిపోతుంది. అతిథులు ఒక్కొక్కరే రాసాగారు. అందరూ ఖరీదైన దుస్తులతో గొప్ప గొప్ప ఖరీదైన గుఱ్ఱాలని కలిగిన బగ్గీలలో రాసాగారు. అది మిక్కిలి మంచు కురిసే కాలము కాబట్టి అందరూ ఖరీదైన లాంగ్‌కోట్స్, తమ విలువైన వస్త్రాల మీద ధరించి వస్తున్నారు. లాంగ్ కోట్స్ చాలా బరువుగా కూడా ఉంటాయి. ఇవి తగిలించుకో డానికి ఒక గది, స్టాండ్లు ఉంటాయి. బాబు తల్లి బంధువులు చాలామంది రావటం వలన వారికి వసతులు చూడటానికని బాబు కొరకు ప్రత్యేకంగా నియమించిన ఆయాకి బాబుని అప్పగించి బంధువులను సంతోషపరచడంలో మునిగి పోయింది. తండ్రి గొప్ప గొప్ప అతిథులతో తమ గొప్పలు చెప్పుకుంటూ సమయం గడుపుతూ ఉన్నాడు. రాత్రి 10 గంటలకు డ్యాన్సు కార్యక్రమము, గొప్ప గొప్ప వారి విందులలో ఉండే ప్రత్యేకమైన త్రాగుడు కార్యక్రమం, చిందుల కార్యక్రమం మొదలయ్యింది. ఆడువారు మగ వారు కలసి నాట్యం చేయటం వారి సాంప్రదాయము. కృశ్చవ్, అతని భార్య అతిథులతో కలిసి నాట్యము చేస్తూ త్రాగుతూ సంతోషిస్తున్నారు. ఇక్కడ బాబు కొరకు నియమించబడిన ఆయా 22 సంవత్సరాల యవ్వనస్తురాలు. (అక్కడ ఆయాలుగా యవ్వనస్తులనే నియమిస్తారు). ఆమె

ప్రియుడు ఆ సమయానికే అక్కడికి వచ్చి ఆమెని పిలిచాడు. బాబు నిద్రపోతున్నాడు. మరలా వెంటనే వచ్చేయొచ్చని బాబుని అక్కడే వున్న ఒక ఉయ్యాల లాంటి బాక్సులో చక్కగా పరుపు అమర్చి గోడ ప్రక్కగా పెట్టి వెళ్ళి పోయింది. అయితే సంగతేమిటంటే, ఆ ఉయ్యాలలాంటి బాక్సు ఉన్న పైగా ఈ లాంగ్‌కోట్స్ తగిలించుకునే స్టాండు ఉంది. ధనవంతుని ఇంట విందు కాబట్టి అతిథులు ఎక్కువగా వస్తున్నారు. అందరికీ లాంగ్‌కోట్స్ ఉన్నందున వారు వాటిని అక్కడే ఉన్న స్టాండుకి తగిలిస్తున్నారు.

అందులో ఒక కోటు జారి బాబు వున్న ఉయ్యాల మీద పడి బాబును కప్పి వేసింది. తరువాత వచ్చే వారు అది బాబు ఉన్న ఉయ్యాల అని గ్రహించక తగిలించుకోవడానికి స్థలము లేక ఒకరి తర్వాత ఒకరు ఆ బాబు ఉన్న ఉయ్యాల మీదనే వేసి చక్కా విందు, నాట్యాలకి వెళ్ళిపోయారు. అందరూ ఇలా ఉండగా 12 గంటలు అయ్యింది. బాబు పుట్టిన రోజు ప్రవేశించింది. కేక్ కట్ చేయాలి. అందరూ కలసి బాబుకి గ్రీటింగ్స్ చెప్పాలి. కనుక తల్లి వెంటనే ఆయా కొరకు వెదకింది. అయితే ఆయా బాబు సంగతి మరచి తన ప్రియుడితో హోటల్‌లో ఉండిపోయింది. ఇక్కడ అందరు ఆయా కోసం వెదుకుతున్నారు. తలా ఒక విధంగా మాట్లాడుతున్నారు. తల్లికి పట్టలేని దుఃఖము వచ్చేసింది. పెద్దగా ఏడ్వటం మొదలు పెట్టింది. ఇంటా బయటా అంతా వెదికారు. కానీ ఎక్కడా బాబు జాడకానీ, ఆయా జాడకానీ కనబడలేదు. కొందరు పోలీస్ రిపోర్టు ఇవ్వడానికి పరిగెత్తారు. కొందరు ఆయా ఇంటికి పరుగెత్తారు. అయినా జాడలేదు.

12 గంటల నుండి 3 గంటల వరకు దేవులాట కార్యక్రమము జరిగింది. ఇక తల్లిదండ్రుల గోడు చూడలేక వచ్చిన బంధువులంతా ఒక్కొక్కరే జారుకోవడం మొదలు పెట్టారు. పోయేటప్పుడు తమ తమ లాంగ్‌కోట్స్ తీసుకొని వెళ్తున్నారు. ఉన్నట్టుండి పెద్ద కేక "ఇదుగో బాబు" అని. అందరూ ఉలిక్కిపడ్డారు. ఎక్కడ ఎక్కడ అంటూ పరుగెత్తు కుంటూ వచ్చారు. తల్లి గభాలున బిడ్డని ఎత్తికొని ముద్దులు పెట్టటం మొదలు పెట్టింది. అయితే వెంటనే పెద్దగా అరిచింది. ఆ బాబు అచేతనంగా ఉన్నాడు. ఈ లాంగ్‌కోట్స్ అతని మీద పడటం వలన ఊపిరి ఆడక ఆ బాబు ఎప్పుడో చనిపోయాడు. ఇక తరువాత పరిస్థితి వ్రాసి మిమ్ములను దుఃఖ పెట్టడం నాకిష్టం లేదు. తల్లి దండ్రులు, బంధువులు గుండెలు అవిసేలాగున ఎంత రోదించారో మనం ఊహించగలం. ఇది క్రిస్మస్ వేడుకకు మంచి నిదర్శనం. ఆ బిడ్డ జన్మదినమున బిడ్డను నిర్లక్ష్యం చేసి వారి విందు వినోదాలలో మునిగిపోయారు. బిడ్డకు ఆనందము కలిగించే పనులు తల్లిదండ్రులు బిడ్డను ఎత్తుకొని బంధువులకు, మిత్రులకు చూపించి దేవుడు తమను ప్రేమించి ఇచ్చిన బిడ్డ అని అందరికీ సాక్ష్యం చెప్పటం మరచి తమ సంతోషాలలో మునిగిపోయి బిడ్డను పోగొట్టుకున్నారు.

ఆలోచించండి. మనము చేసే ఈ క్రిస్మస్ పండుగ అలా ఉందేమో. క్రీస్తుకు ప్రాముఖ్యత ఇవ్వకుండా క్రీస్తుని సంతోషపరచకుండా క్రీస్తులేని క్రిస్మస్ పండుగను చేసి దేవుని దుఃఖ పెడుతున్నామేమో ఆలోచించండి. క్రీస్తుతో క్రిస్మస్ చేసి దీవెనలు పొందుదాము.


## ఇంటర్నెట్‌లో తెలుగు బైబిల్

**మీరు ఎక్కడున్నా సరే, మీ స్మార్ట్ ఫోన్, ల్యాప్‌టాప్, డెస్క్‌టాప్‌లలో తెలుగు బైబిల్ చూడవచ్చును. అంతేకాక తెలుగు-ఇంగ్లీషు ప్యారలల్ బైబిల్, తెలుగు ఆడియో బైబిల్, తెలుగు బైబిల్ ఎన్‌సైక్లోపీడియా, తెలుగు ఆడియో, వీడియో పాటలు, తెలుగు పాటల రచనలు, అద్భుత సాక్ష్యములు, తెలుగు క్రైస్తవ సినిమాలు, బైబిల్ వాల్‌పేపర్స్, తెలుగు క్రైస్తవ పుస్తకములు, క్రైస్తవ వివాహ వేదిక, మీ ప్రార్థన అవసరతల కొరకు ప్రార్థనా గది... ఇంకా మరెన్నో మీ కోసం... నేడే దర్శించండి... www.onlinetelugubible.net**

**www.onlinetelugubible.net**

# పరలోకము నుండి భూలోకమునకు దిగివచ్చిన క్రీస్తు

క్రీస్తు పరలోకము నుండి వచ్చిన వాడు కనుకనే పరలోక రాజ్య రహస్యములు అనేకములు జనులకు తేటతెల్లము చేశాడు. అనేక ఉపమానముల ద్వారా పరలోక సంగతులు తెలిపినాడు.

"పై నుండి వచ్చువాడు అందరికి పైనున్నవాడు భూమి నుండి వచ్చువాడు భూసంబంధమైన సంగతులను గూర్చి మాటలాడును. పరలోకము నుండి వచ్చిన వాడు అందరికి పైగా నుండి తాను కన్న వాటిని గూర్చియు విన్న వాటిని గూర్చియు సాక్ష్యమిచ్చును" – యోహాను 3:31,32.

పరలోకము నుండి తను తండ్రిచేత పంపబడ్డానని యోహాను 6:38 లో ఇలా చెప్తున్నాడు, నా ఇష్టము నెరవేర్చు కొనుటకు నేను రాలేదు. నన్ను పంపిన వాని చిత్తము నెరవేర్చుటకే పరలోకము నుండి దిగివచ్చితినని ప్రభువు చెప్పాడు.

యోహాను 16:27–30లో శిష్యులు యేసును ప్రేమించి యేసు తండ్రి యొద్ద (పరలోకము) నుండి బయలుదేరి వచ్చెనని తిరిగి తండ్రి యొద్దకు వెళ్ళుచున్నాడని విశ్వసించారు. మొదటి మనుష్యుడు భూసంబంధియై మంటి నుండి పుట్టిన వాడు, రెండవ మనుష్యుడు (యేసు) పరలోకము నుండి వచ్చిన వాడు.

**మానవ జన్మమెత్తిన యేసు:** రాజైన ఆహాజు కాలంలో యెషయా (7:14,15) ప్రవచనము–దావీదు వంశస్థులారా వినుడి, మనుష్యులను విసికించుట చాలదనుకొని నా దేవుని కూడా విసికింతురా! కాబట్టి ప్రభువు తానే యొక సూచన మీకు చూపును. ఆలకించుడి కన్యక గర్భవతియై కుమారుని కని అతనికి ఇమ్మానుయేలను పేరు పెట్టును.

**యెషయా 9:6** – ఏలయనగా మనకు శిశువు పుట్టెను మనకు కుమారుడు అనుగ్రహింపబడెను ఆయన భుజముల మీద రాజ్య భారముండును. ఆశ్చర్యకరుడు, ఆలోచనకర్త, బలవంతుడైన దేవుడు, నిత్యుడగు తండ్రి, సమాధానకర్తయగు అధిపతి అని అతనికి పేరు పెట్టబడును.

మరియమ్మతో గబ్రియేలు చెప్పిన మాట లూకా 1:31 "ఇదిగో నీవు గర్భము ధరించి కుమారుని కని ఆయనకు యేసు అను పేరు పెట్టుదువు" అప్పుడు మరియ సంభ్రమాశ్చర్యములతో నేను పురుషుని ఎరుగని దాననే ఇదెలాగు జరుగునని దూతతో అనగా "పరిశుద్ధాత్మ నీ మీదకి వచ్చును. సర్వోన్నతుని శక్తి నిన్ను కమ్ముకొనును గనుక పుట్టబోవు శిశువు పరిశుద్ధుడై దేవుని కుమారుడనబడును" అని దూత జవాబిచ్చినది.

యోహాను 1:14లో పరిశుద్ధ యోహాను దేవుని రొమ్మున ఆనుకొనిన ప్రియ శిష్యుడైన యోహాను ఏమని వ్రాస్తున్నాడంటే "ఆదియందు వాక్యముండెను. ఆ వాక్యము దేవుని యొద్ద నుండెను ఆ వాక్యము దేవుడైయుండెను. ఆ వాక్యము శరీరధారియై కృపాసత్య సంపూర్ణుడుగా మన మధ్య నివసించెను.

**అపొస్తలుడైన పౌలు యేసుని గూర్చిన వివరణ:**

ఫిలిప్పీ2:6–8 ఆయన దేవుని స్వరూపము కలిగిన వాడైయుండి, దేవునితో సమానముగా ఉండుట విడిచి పెట్టకూడని భాగ్యమని యెంచుకొనలేదు గాని మనుష్యుల పోలికగా పుట్టి, దాసుని స్వరూపమును ధరించుకొని, తన్ను తానే రిక్తునిగా చేసికొనెను. మరియు ఆయన ఆకారమందు మనుష్యుడుగా కనబడి, మరణము పొందునంతగా, అనగా సిలువ మరణము పొందునంతగా విధేయత చూపినవాడై, తన్ను తాను తగ్గించుకొనెను.

పౌలుగారు 1తిమోతికి 3:16లో ఇలా వ్రాస్తున్నాడు నిరాక్షేపముగా దైవభక్తిని గూర్చిన మర్మము గొప్పదైయున్నది;

ఆయన సశరీరుడుగా ప్రత్యక్షమయ్యెను
ఆత్మవిషయమున నీతిపరుడని తీర్పునొందెను
దేవదూతలకు కనబడెను
రక్షకుడని జనములలో ప్రకటింపబడెను
లోకమందు నమ్మబడెను
ఆరోహణుడై తేజోమయుడయ్యెను.

1యోహాను 4:2లో "యేసుక్రీస్తు శరీరధారియై వచ్చెనని యే ఆత్మ ఒప్పుకొనునో అది దేవుని సంబంధమైనది; యే ఆత్మ యేసును ఒప్పుకొనదో అది దేవుని సంబంధమైనది కాదు. 2యోహాను 7వ వచనములో యేసుక్రీస్తు శరీరధారియై వచ్చెనని యొప్పుకొనని వంచకులు అనేకులు లోకములో బయులుదేరి యున్నారు.

ఇకపోతే ఈ యేసు తండ్రి యోసేపు కాదు, పరలోకపు పరిశుద్ధ తండ్రియే కాని భూసంబంధమైన వారు కారు అనుటకు నిదర్శనములు యెషయా 7:14 "కన్యక గర్భవతియై కుమారుని కని అతనికి ఇమ్మానుయేలు అని పేరు పెట్టును. మత్తయి 1:18లో ఇలా వ్రాస్తున్నారు, ఆయన తల్లియైన మరియ యోసేపుకు ప్రధానము చేయబడిన తరువాత వారేకము కాకమునుపు ఆమె పరిశుద్ధాత్మ వలన గర్భవతిగా ఉండెను.

గబ్రియేలు దూత మొదటిసారిగా మరియతో సంభాషించి యేసు తన గర్భమున జన్మించును అని చెప్పినపుడు మరియ భయపడి " నేను పురుషుని ఎరుగనిదాననే ఇది నాకు ఎలాగు సంభవించునని దూతతో అనినపుడు ఆ దూత "పరిశుద్ధాత్మ నీ మీదకి వచ్చును సర్వోన్నతుని శక్తి నిన్ను కమ్ముకొనును కనుక పుట్టబోవు శిశువు పరిశుద్ధుడై దేవుని కుమారుడనబడును అని జవాబిస్తుంది.

మరలా మనము యోహాను 1:14లో చూచినట్లయితే దేవుడైయున్న ఆ వాక్యమే శరీరధారియై కృపాసత్యస్వరూపుడుగా మన మధ్య నివసించెను. యోహాను 3:16లో తన అద్వితీయ కుమారునిగా పుట్టిన వానియందు... అని సంభోదించారు. చివరిగా 1యోహాను4:9లో మనము ఆయన ద్వారా జీవించునట్లు దేవుడు తన అద్వితీయ కుమారుని లోకములోనికి పంపెను. వీటన్నిటినిబట్టి యోచించినట్లయితే యేసుక్రీస్తు పరలోక సంబంధి. పరలోకము నుండి భూలోకమునకు దిగి వచ్చినాడు.

**"పాపులను రక్షించుటకు క్రీస్తుయేసు లోకమునకు వచ్చెను అను మాట నమ్మదగినదియు పూర్ణాంగీకారమునకు యోగ్య మైనదై ఉన్నది".**

# నడచి వచ్చింది క్రిస్మసమ్మ

**ఎందుకమ్మ పండుగమ్మా**
**మళ్ళీ ఎందుకొచ్చావమ్మా**
**ఎవర్ని ఉద్ధరిద్దామని**
**రెండు వేల సంవత్సరాలుగా**
**నడిచి నడిచి నీనడ్డి విరిగి ఉండాలి**
**ముక్కుతూ మూల్గుతూ**
**ముని ముని ముని ముని**
**మునుమడి పెళ్ళికొచ్చినట్లు**
**అంతదూరం నుండి ఇంతదూరం వరకు**
**ఎందుకాశ్రమ నీకు**
**ఏమి ఆశించి వస్తున్నావో తెలియదు**
**నువ్వొచ్చావని, నడిచొచ్చావని**
**ఎవరైనా, ఒకరైనా పులకిస్తారా! పలకరిస్తారా!**
**ఎవరి కొత్తబట్టల్లో వారు**
**ఎవరి వరి పొలాలులో వారు**
**ఎవరి ఫలసాయంలో వారు**
**ఎవరి పలావులో వారు**
**నిన్నెవరు పట్టించుకుంటారమ్మ**
**మీ కోసం దేవుణ్ణి తెచ్చానంటావు**
**మృత్యుంజయుడిగా ఆయన్ని చేశానంటావు**
**ఎవరూ పట్టించుకోరు నిన్ను**
**సువార్తమ్మా నీకు**
**సుస్తీ చేసిందని విన్నాం**
**కర్ర పట్టుకొని ముక్కుతూ మూల్గుతూ**
**ప్రతి యేటా పండగ సందడికి**
**కుంటుకుంటూ వచ్చిపోతుంటావు**
**మా మనుష్యులు మారరు**
**చేరరు నీ దరికి**
**బాలయేసుడు మరల**
**ఱేడై వచ్చువరకు**

సహజకవి
డా.ఎన్. జయకుమార్‌రావు, విశాఖపట్నం

# చందాదారుల వివరాలు

| | |
|---|---|
| శ్రీమతి కె. సుభద్ర, విజయవాడ | రూ. 2,000 |
| శ్రీమతి పి. అనిత, ఇచ్ఛాపురం, శ్రీకాకుళం జిల్లా | రూ. 1,200 |
| కుమారి జయదేవి, గుంటూరు | రూ. 1,000 |
| శ్రీమతి ఆర్. జయమ్మలాబాను, గుంతకల్ | రూ. 1,000 |
| శ్రీమతి సి.హెచ్.సుభాషిణి, గుడివాడ, కృష్ణాజిల్లా | రూ. 1000 |
| శ్రీ కె. ఐజక్ ఒంగోలు, ప్రకాశం జిల్లా | రూ. 1000 |
| పేరు తెలీదు (21-2-18 తేది) బ్యాంక్ అకౌంట్ | రూ. 1000 |
| శ్రీమతి రాజ్యలక్ష్మి, భోపాల్ | రూ. 1000 |
| శ్రీమతి రత్నకుమారి, కరీంనగర్ | రూ. 500 |
| శ్రీ పరుసు వెంకటరావు, బెంగుళూరు | రూ. 500 |
| శ్రీ పి. యేసుబాబు లోకేష్, ఎర్రంపల్లి, ప.గో.జిల్లా | రూ. 500 |
| శ్రీ పి. దేవదానం, నగరంపాలెం, గుంటూరు | రూ. 500 |
| కుమారి లీనా, బెంగుళూరు | రూ. 500 |
| శ్రీ వి. యోహాను, వనపర్తి, మహబూబ్‌నగర్‌జిల్లా | రూ. 500 |
| శ్రీమతి కె.లూధియ, గోగులమూడి, గుంటూరుజిల్లా | రూ. 500 |
| శ్రీ యం. నిర్మల్‌కుమార్, అనంతపురం | రూ. 500 |
| శ్రీ ఎ. శ్రీనివాసరెడ్డి, హైదరాబాద్ | రూ. 500 |
| కుమారి యం. విక్టోరియారాణి, యర్రగొండపాలెం | రూ. 500 |
| శ్రీ ఏ. పరిశుద్ధ రాజు, నరసాపురం | రూ. 500 |
| పాస్టర్.టి.రమేష్ అబ్రాహాము, పెన్నాడ, ప.గోజిల్లా | రూ. 500 |
| శ్రీ పి. ఇమ్మానియేలు, విజయవాడ | రూ. 500 |
| శ్రీమతి గ్రేస్ మంజుల, బెంగళూర్ | రూ. 500 |
| పేరు తెలీదు (తేది12-10-17) బ్యాంక్ అకౌంట్ | రూ. 400 |
| పాస్టర్ పి. సత్యానందం, మౌలాలి, హైదరాబాద్ | రూ. 300 |
| పాస్టర్ జి. నల్లయ్య, కందుకూరు, ప్రకాశంజిల్లా | రూ. 300 |
| శ్రీ కె. సురేష్, ఉప్పరపల్లె, కడప జిల్లా | రూ. 300 |
| శ్రీ టి. నాగరాజు, చీమకుర్తి, ప్రకాశంజిల్లా | రూ. 300 |
| శ్రీ ఐ. అనిల్‌కుమార్, కాకినాడ, తూ.గో.జిల్లా | రూ. 300 |
| శ్రీమతి వి.శారాభాయి, భీమవరం | రూ. 300 |
| శ్రీమతి యం. పుల్లమ్మ, కడప | రూ. 300 |
| శ్రీ బాలాజీరావు సింథియా, వైజాగ్ | రూ. 300 |
| కుమారి షెఫేలా, దొనకొండ, ప్రకాశం జిల్లా | రూ. 300 |
| శ్రీ కె. ఉజ్జీవరాజు, వనపర్తి, మహబూబ్‌నగర్‌జిల్లా | రూ. 250 |
| శ్రీ ఆర్. ఇన్నయ్య, గుంతకల్లు | రూ. 200 |
| శ్రీ టి. చిన్నా, మల్కీపురం, తూ.గో.జిల్లా | రూ. 200 |
| శ్రీమతి బి. ప్రేమలత, కడప | రూ. 200 |
| శ్రీమతి కె. వాణికుమారి, చీరాల, ప్రకాశంజిల్లా | రూ. 200 |
| శ్రీ డి. సుమన్, రుద్రాంగి, కరీంనగర్‌జిల్లా | రూ. 200 |
| పాస్టర్ పి. కొర్నేలి, మామిళ్ళపల్లి, ప్రకాశంజిల్లా | రూ. 200 |
| శ్రీమతి జి. లీలారాణి, ఒంగోలు, ప్రకాశంజిల్లా | రూ. 200 |

| | |
|---|---|
| శ్రీ బి. నాగభూషణం, వెంకటగిరి, నెల్లూరుజిల్లా | రూ. 200 |
| శ్రీ పి. దేవదానం, పెదదోర్నాల, ప్రకాశంజిల్లా | రూ. 200 |
| కుమారి కె. లక్ష్మిప్రియ, ఒంగోలు | రూ. 200 |
| శ్రీ కె. దుర్గాప్రసాద్, రాజమండ్రి | రూ. 200 |
| శ్రీ పి. గిద్యోను, నేరేడ్‌మెట్, హైదరాబాద్ | రూ. 200 |
| శ్రీ వై. జోసఫ్, భీమవరం, ప.గో.జిల్లా | రూ. 200 |
| శ్రీమతి టి.నిర్మలశాంసన్, వెలిగండ్ల, ప్రకాశంజిల్లా | రూ. 200 |
| శ్రీమతి కె. ప్రేమారూత్, గుంటూరు | రూ. 200 |
| శ్రీ కె. జెకర్యా, నర్సీపట్నం, విశాఖపట్నజిల్లా | రూ. 200 |
| శ్రీమతి యం. అరుణకుమారి, విశాఖపట్నం | రూ. 200 |
| శ్రీ కె. యెషయా, ఆర్.జి.పురం, ప్రకాశంజిల్లా | రూ. 200 |
| శ్రీమతి టి. సుమలత, ఆర్.జి.పురం, ప్రకాశంజిల్లా | రూ. 200 |
| శ్రీమతి ఎన్. సరోజిని, నెల్లూరు | రూ. 200 |
| శ్రీమతి జి. రోజమ్మ, చీరాల, ప్రకాశం జిల్లా | రూ. 200 |
| శ్రీమతి సి.హెచ్. పుష్పారాణి, కాకినాడ | రూ. 200 |
| శ్రీ కె. లాజరస్, కొయ్యలగూడెం, ప.గో.జిల్లా | రూ. 200 |
| శ్రీ యం.శ్రీకర్‌కుమార్, జజ్జూరు, కృష్ణాజిల్లా | రూ. 200 |
| శ్రీ ఆర్. శ్రీనివాస్, రావులపాలె, తూ.గో.జిల్లా | రూ. 200 |
| శ్రీ పి. దేవదానం, నగరంపాలెం, గుంటూరు | రూ. 200 |
| శ్రీ యం. ఐజక్, దాసన్నపేట, విజయనగరం | రూ. 200 |
| శ్రీమతి కె. హేమాబాబ్జి, భీమవరం | రూ. 200 |
| శ్రీమతి జె.డి. సుహాసిని ,రాజమండ్రి,తూ.గో జిల్లా | రూ. 200 |
| శ్రీ సి.హెచ్.రామక్రిష్ణ, ఏలూరు, ప.గో జిల్లా | రూ. 200 |
| శ్రీ కె.రవికుమార్, హైదరాబాదు | రూ. 200 |
| శ్రీ కె.వి.వి.రమణ, గండేపల్లి, తూ.గో జిల్లా | రూ. 200 |
| శ్రీ యం. అబ్రాహాము, తాడేపల్లి, గుంటూరు | రూ. 200 |
| పేరు తెలీదు (తేది.7-4-18), బ్యాంకు అకౌంట్ | రూ. 200 |
| పేరు తెలీదు (తేది.15-4-18), బ్యాంకు అకౌంట్ | రూ. 200 |
| శ్రీ టి. మరియబాబు, గొట్టిపాడు, ప్రకాశంజిల్లా | రూ. 200 |
| శ్రీమతి బి. కళ్యాణి, బెంగుళూరు | రూ. 200 |
| పాస్టర్ బి. నెహెమ్యా, చిన్నగంజాం, ప్రకాశంజిల్లా | రూ. 200 |
| యు. మేరి సలోమి, సిరివెళ్ళ, కర్నూలు జిల్లా | రూ. 200 |
| శ్రీ కె. సందీప్‌తేజ, సూళ్ళూరుపేట, నెల్లూరుజిల్లా | రూ. 200 |
| శ్రీ కొట్టె కమల్, శ్రీరాంపురం, ఆదిలాబాద్ | రూ. 150 |
| పాస్టర్ జె. జయరాములు, కాకినాడ | రూ. 150 |
| పాస్టర్ ప్రకాశం, నారాయణపురం, వరంగల్‌జిల్లా | రూ. 150 |
| శ్రీ కె.జె. జ్యోతిరాజ్, మార్కాపురం | రూ. 150 |
| శ్రీ పి. ఆనంద్‌సాగర్, కాకినాడ | రూ. 150 |
| పాస్టర్ వి.ఎ.యన్.ప్రసాద్, జడ్చర్ల | రూ. 150 |
| పాస్టర్ టి. విజయపాల్, నరసరావుపేట | రూ. 150 |
| శ్రీమతి బి. ఎస్తేర్‌రాణి, గోగులమూడి, గుంటూరు జిల్లా | రూ. 150 |

| | | |
|---|---|---|
| పాస్టర్ టి. ఆదాము, శంకవరప్పాడు, ప్రకాశంజిల్లా | రూ. | 150 |
| పాస్టర్ ఎ మత్తయ్య, వినుకొండ, గుంటూరు జిల్లా | రూ. | 150 |
| శ్రీ పి. చిన్నారావు, విజయవాడ, కృష్ణాజిల్లా | రూ. | 150 |
| శ్రీమతి పి. విజయలక్ష్మి, ఎర్రగొండపాలెం, ప్రకాశం జిల్లా | రూ. | 150 |
| శ్రీ టి. సునీల్‌కుమార్, కోవెరపాలెం, నెల్లూరుజిల్లా | రూ. | 150 |
| శ్రీమతి వై. కెజియాసత్యసారధి, హైదరాబాద్ | రూ. | 150 |
| వి. మేరినిర్మల, మెట్రోపాలిటన్ మిషన్, విజయవాడ | రూ. | 150 |
| శ్రీ టి. మధుసూధన్, గుంటూరు | రూ. | 150 |
| పాస్టర్ బి. జెకర్యా, రావిపాడు, ప్రకాశం జిల్లా | రూ. | 100 |
| **ఆగష్టు నెలలో చందాకట్టిన వారు** | | |
| శ్రీమతి రాజ్యలక్ష్మి, భోపాల్ | రూ. | 1000 |

**మనియార్డరు ద్వారా, నెట్ బ్యాంకింగ్ ద్వారా డబ్బు ట్రాన్స్‌ఫర్ చేసిన వారు తప్పని సరిగా మాకు ఫోన్ చేసి తెలియజేయాలి. లేనిచో వారి పేరు చందాదారుల లిస్టులో ఉండదు. చందాకట్టిన వారిలో ఎవరి పేరైనా లేనిచో దయచేసి 9440217726 నంబరుకి ఫోన్ చేయమని కోరుచున్నాము**

**బైబిల్ క్విజ్ – 43 ప్రశ్నలకు జవాబులు వ్రాసిన వారు :**


1) **శ్రీ టి. మరియబాబు**, బల్లికురవ. ప్రకాశం జిల్లా
2) **శ్రీ కె.లోకేష్,** కొత్తగూడెం
3) **యం రోజా,** కందవల్లి, ప.గో.జిల్లా
4) **శ్రీమతి వి. శారాభాయి,** భీమవరం, ప.గో.జిల్లా
5) **సూజన్న వెస్లీ,** ఆకివీడు, ప.గో జిల్లా
6) **జి. రోజమ్మ,** ప్రసాద్‌నగర్, వేటపాలెం, ప్రకాశంజిల్లా
7) **శ్రీ కె. బెంజిమెన్,** విజయవాడ, కృష్ణా జిల్లా
8) **శ్రీ వెంకటయ్య,** కర్నాటక.
9) **శ్రీ కె. అప్పలస్వామి,** దాకమర్రి, విశాఖపట్నం జిల్లా
10) **శ్రీ హోసన్న,** కడప
11) **కె. ప్రేమారూత్,** గుంటూరు

## బైబిల్ క్విజ్ - 43 జవాబులు

**1.** పాపములే(యిర్మియా 5:25) **2.** వంచకులు(6:13) **3.** 7:28 **4.** 8:15 **5.** తన ఐశ్వర్యమున(9:23) **6.** జనముల(10:3) **7.** కీడును(11:14) **8.** ముండ్ల(12:13) **9.** దక్షిణ(13:19) **10.** అనేకములు(14:7) **11.** దుష్టుల (15:21)**12.**శౌర్యమును(16:21)**13.** యెహోవాను(17:7) **14.** వాక్యము (18:18) **15.** తోఫెతులో (19:14 ) **16.** 20:12 **17.** ప్రాణము(21:9) **18.** కొన్యా (22:24) **19.** 23:29 **20.** 24:6

## ఈ నెల ప్రశ్న -డిసెంబర్-2018

**ఏది శాశ్వతము కాదు?** (సామెతలు)
(రెఫరెన్సు తప్పని సరిగా ఉండాలి)




మీ జవాబు ఈ నెల 20వ తేదీ లోపు మీ పేరు, పత్రిక సీరియల్ నంబరుతో 9440217726 నంబరుకి **SMS** ద్వారా పంపించాలి. సరైన సమాధానం పంపిన వారిలో 'లక్కిడిప్' ద్వారా ఒకరిని ఎంపిక చేసి వారికి రూ. 125/-లు విలువ చేసే **'ఆంధ్రక్రైస్తవ ఉజ్జీవ కీర్తనలు'** అనే 1000 పాటలు ఉన్న పుస్తకము బహుమతిగా ఇవ్వబడుతుంది. అయితే ఈ అవకాశం **'చందాదారులకు మాత్రమే'**. అనగా చందా చెల్లించిన వారు మాత్రమే ఈ ప్రశ్నకు జవాబు పంపించాలి. 20వ తేది లోపు చందా చెల్లించే వారు కూడా పాల్గొనవచ్చును.

**ఆగష్టు నెల ప్రశ్నకు జవాబు పంపించిన వారు**
జవాబు : ప్రభువైన యెహోవా (కీర్తనలు 68:20)

1) యన్. ప్రేమలత, కడప 2) కె.లక్ష్మీప్రియ, ఒంగోలు 3) శ్రీమతి వి.శారాభాయి, భీమవరం, 4) శ్రీమతి కె. సుభద్ర, విజయవాడ, కృష్ణాజిల్లా 5) యం. విక్టోరియారాణి, యర్రగొండ పాలెం, ప్రకాశంజిల్లా 6) శ్రీ టి. మరియబాబు, బల్లికురవ, ప్రకాశం జిల్లా 7) శ్రీ పి.చిన్నారావు,విజయవాడ, కృష్ణాజిల్లా 8) ప్రేమారూత్, గుంటురు.9) పి. దేవదానం, పెదదోర్నాల, ప్రకాశంజిల్లా 10) జి.రోజమ్మ, ప్రసాద్‌నగర్, వేటపాలెం, ప్రకాశంజిల్లా

లక్కిడిప్ ద్వారా **'ఆంధ్రక్రైస్తవ ఉజ్జీవ కీర్తనలు'** అను పాటల పుస్తకమును బహుమతిగా పొందిన వారు :



# అక్షరయజ్ఞం

## క్రిస్మస్ స్పెషల్ బైబిల్ క్విజ్

మత్తయి, మార్కు లూకా, సువార్తల నుండి



శ్రీమతి కె. ప్రసన్న పరాక్రమ్

1. మత్తయి సువార్తలోని ఇమ్మానుయేలు అను పేరు యెషయా గ్రంథములో ఏ అధ్యాయంలో ఉంది?
2. యేసుప్రభువు ఎక్కడ నుండి వచ్చి బాప్తిస్మము తీసుకున్నాడు? (మార్కు)
3. మరియ ఎలీసబెతుతో ఎంతకాలము ఉండెను? (లూకా)
4. పేతురు, అంద్రెయల పట్టణము ఏది? (యోహాను)
5. బాలుడైన యేసుని చంపజూచిన హేరోదు కుమారుని పేరేమిటి? (మత్తయి)
6. యేసుప్రభువు శిష్యుడైన లేవి తండ్రి పేరేమిటి?(మార్కు)
7. అన్న అను ప్రవక్త్రి యొక్క తండ్రి పేరేమిటి?(లూకా)
8. ఒకడు క్రొత్తగా జన్మించితేనేకాని అతడు దేవుని రాజ్యమును చూడడు అని యేసు ఎవరితో చెప్పెను? (యోహాను)
9. మత్తయి 4:4ను పోలిన వచనము ద్వితీయోపదేశ కాండములో ఎక్కడ ఉన్నది? (మత్తయి)
10. సేన అను దయ్యము పట్టిన వాడు స్వస్థత పొందిన తరువాత ఎక్కడ ఆ కార్యమును గూర్చి ప్రకటించెను?
11. శతాధిపతి యొక్క ప్రియుడైన దాసుని స్వస్థపరచిన తర్వాత యేసు ఏ ఊరికి వెళ్ళెను? (లూకా)
12. 5000 వేలమందికి పంచి పెట్టిన రొట్టెలు దేనితో (ఏ పిండితో) చేయబడినవి? (యోహాను)
13. అబ్రాహాము మొదలుకొని క్రీస్తు వరకు మొత్తం ఎన్ని తరములు? (మత్తయి)
14. పిల్లల రొట్టె తీసికొని కుక్కపిల్లలకు వేయుట యుక్తము కాదు అని యేసు చెప్పిన స్త్రీ ఏ దేశస్తురాలు? (మార్కు)
15. "ఉత్తమమైన దానిని ఏర్పరచుకొనెను" అని యేసు ఎవరి గురించి ఎవరితో చెప్పెను? (లూకా)
16. లాజరు చనిపోయిన ఎన్ని దినములకు యేసు బేతనియ వెళ్ళెను? (యోహాను)
17. అర షెకెలు అను పన్నును యేసు తనతో పాటు ఉన్న ఏ శిష్యునికి చెల్లించమని చెప్పెను? (మత్తయి)
18. యేసుప్రభువు శిష్యులైన యాకోబు, యోహానుల తండ్రి పేరు ఏమిటి? (మార్కు)
19. యేసును చూచుటకు జక్కయ్య ఏ చెట్టు ఎక్కెను? (లూకా)
20. "ఒక మనుష్యుడు ప్రజల కొరకు చనిపోవుట మీకు ఉపయుక్తము" అని చెప్పిన ప్రధాన యాజకుని పేరు ఏమిటి? (యోహాను)

**గమనిక :–** మీ జవాబులను **SMS/Whatsapp**ద్వారా కూడా పంపవచ్చును. **SMS/Whatsapp** ద్వారా పంపేవారు మీ పేరు, అడ్రస్ లేబుల్ మీద ఉన్న సీరియల్ నంబరుతో **"క్రిస్మస్ స్పెషల్ బైబిల్ క్విజ్"** అని టైపు చేసి, ప్రశ్న నంబరు, జవాబు, బైబిల్ రెఫెరెన్సుతో జవాబులన్నీ ఒకే మేసేజ్‌లో 9440217726 నంబరుకు పంపాలి. పోస్టుకార్డు లేదా ఎన్వలప్ కవరు ద్వారా జవాబులు (తెల్లపేపరు మీద, అడ్రస్ లేబుల్ మీద ఉన్న సీరియల్ నంబరు, మీ ఫోన్ నంబరు వ్రాసి) పంపదలచిన వారు ఈ నెల 20వ తేదిలోపు **పరిశుద్ధత-బైబిల్ క్విజ్, పోస్ట్‌బాక్స్ నెం.28, ఒంగోలు-523001** అడ్రసుకు పంపగలరు.

**అన్ని ప్రశ్నలకు సరైన జవాబులు వ్రాసిన వారిలో ఒకరికి**

**"సువార్తలలోని యేసుకథ"**

**అను మూడు భాగముల మూడు పుస్తకములు (రూ. 225/-)**

**లక్కీడిప్ ద్వారా ఎంపిక చేసి ఉచితంగా పంపబడును**

**సీరియల్ నంబరు** మరియు మీ **ఫోన్ (మొబైల్) నంబరు** తప్పని సరిగా వ్రాయాలి. లేనిచో జవాబులు అంగీకరించబడవు.